# దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యం

తెలంగాణలో అధికారానికై కార్యకర్తలు కృషి చేయాలి ఐటి ఎలక్ట్రానిక్స్, సిల్క్ డెవలప్మెంట్ శాఖ కేంద్ర సహాయ మంత్రి రాజీవ్ 16లో...




నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 16, అక్టోబర్ 2023

16 పేజీలు




## ఆరుస్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు



- రెండు సీట్లు దక్కించుకున్న ఉత్తమ్
- సాగర్ నుంచి జానా తనయుడు పోటీ
- సీటు దక్కించుకున్న వేముల వీరేశం
- ప్రచార హోరు పెంచనున్న అభ్యర్థులు

**ప్రభాతవార్త సూర్యాపేట :** జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీకి దరఖాస్తులు చేసుకున్న ఆశావాహులకు రాష్ట్రంలో 55 స్థానాల్లో ఉత్కంఠతకు తెరపడింది. రాష్ట్ర, సెంట్రల్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీల్లో సుదీర్ఘ చర్చల అనంతరం పార్టీ అధిష్టానం ఎట్టకేలకు మొదటి జాబితాను ఆదివారం ప్రకటించింది. రాష్ట్రంలో ప్రకటించిన 55 స్థానాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలకు గాను 6 స్థానాల్లో మాత్రమే కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేసింది. కోదాడ నియోజకవర్గం నుంచి నల్లమాద పద్మావతిరెడ్డి, హుజూర్‌నగర్ నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నల్లగొండ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నకిరేకల్ వేముల వీరేశం, నాగార్జునసాగర్ కుందురు జయవీరారెడ్డి, ఆలేరు బీర్ల అయిలయ్య అభ్యర్థిత్వాలను ఖరారు చేశారు. వివరాలు 2 పేజీలో...

## ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రకటనతో వేడెక్కిన హుజూర్‌నగర్ రాజకీయం



- మరోసారి పోరులో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శానంపూడి సైదిరెడ్డి
- గెలుపు కోసం ఇరు నేతల కుస్తీ
- అభివృద్ధి నిధులు ఇస్తామంటూ ఇతర పార్టీ నేతలను చేర్చుకుంటూ పోటీలో ముందుకు

హుజూర్‌నగర్‌టౌన్ ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ అసెంబ్లీ స్థానానికి ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించడంతో ఒక్కసారిగా హుజూర్‌నగర్ రాజకీయాలు వేడెక్కాయి. తెలంగాణ అసెంబ్లీ స్థానాల్లో ఎవరు గెలుస్తారు అని అందరూఎదురు చూసే నియోజకవర్గాల్లో హుజూర్‌నగర్ కూడా ఒకటి. ఎందుకంటే ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా శనివారం ప్రకటించిన జాబితాలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ దిగ్గజం, మాజీ మంత్రి, పిసిసి ప్రెసిడెంట్, ప్రస్తుత నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేరు ఉండటం ప్రధానంగా చెప్పవచ్చు. 2 పేజీలో...

# ఎన్నికల వేళ.. మేనిఫెస్టో భళా

- అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో అమలుకు హామీ
- మేనిఫెస్టో ప్రచారంపై బిఆర్ఎస్ అభ్యర్థుల దృష్టి
- ప్రజలను మభ్య పెట్టే మేనిఫెస్టో అంటున్న ప్రతిపక్షాలు



**ప్రభాతవార్త సూర్యాపేట :** కొద్ది రోజులుగా బిఆర్ఎస్ ప్రకటించే మేనిఫెస్టో ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగేలా ఉంటుందని ఆపార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు చెపుతున్న విషయం సిఎం కెసిఆర్ ప్రకటనతో నిజమైంది. కాంగ్రెస్ గ్యారంటీలను తలదన్నేలా బిఆర్ఎస్ మేనిఫెస్టో ఉంది. అధికారంలోకి వచ్చిన ఆరు మాసాల్లో మేనిఫెస్టోలోని అమలు చేసి తీరుతామని కెసిఆర్ వెల్లడించారు. అధికారంలోకి వస్తే ఇవన్నీ అమలు చేయాలంటే మరింత భారం పడుతుందనడంలో ఎంత మాత్రం సందేహం లేదు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు కూడా భారం పడేలా ఉన్నాయి. ఈ క్రమంలో బిఆర్ఎస్ మరో అడుగు ముందుకేసి ప్రకటించిన మేనిఫెస్టోను పరిశీలిస్తే అమలు ఏ మేరకు జరుగుతుందో కాలం నిర్ణయిస్తుందని రాజకీయ విశ్లేషకులు 16లో...




## ఆరుస్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన మొదటి జాబితాలో 12 మంది బిసిలకు , ఇద్దరు బ్రాహ్మణులకు, ఎస్‌సిలు, 11, ఎస్‌టిలు 2, వెలమలకు 7, మహిళలకు 3, రెడ్డి సామాజిక వర్గానికి 17 సీట్లు ఖరారు చేశారు. ఎన్నికల కమిటీల్లో పలు దఫాలుగా చర్చించి కమిటీ సభ్యులంతా ఏకాభిప్రాయానికి వచ్చి అభ్యర్థులను ప్రకటించారు. ఎట్టకేలకు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అనుకున్న రెండు స్థానాల్లో రెండు స్థానాలను దక్కించుకున్నారు. సీనియర్ కాంగ్రెస్ నేత జానారెడ్డి కూడా తన తనయుడికి టికెట్‌ను ఇప్పించుకున్నారు. ఈ మధ్య కాలంలోనే కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్న వేముల వీరేశం కూడా నకిరేకల్ నియోజకవర్గంలో పోటీ చేసేందుకు టికెట్ సాధించుకున్నారు. సూర్యాపేట, మిర్యాలూగూడెం, భువనగిరి, మునుగోడు, తుంగుతుర్తి, దేవరకొండ స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేయాల్సి వుంది. రెండు మూడు రోజుల్లో ఖరారు చేయనున్నట్లు ఎలక్షన్ స్ర్కీనింగ్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఖరారు కాని నియోజకవర్గాల్లోని ఆశావాహుల్లో ఉత్కంఠత నెలకొంది. ఇదిలా ఉండగా కోదాడ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న నల్లమాద పద్మావతిరెడ్డి 2014లో బొల్లం మల్లయ్యయాదవ్‌పై గెలుపొందింది. తిరిగి 2018 ఎన్నికల్లో మల్లయ్యయాదవ్‌పై స్వల్ప ఓట్ల తేడాతో ఆమె ఓటమి పాలయ్యింది. తిరిగి టికెట్‌ను సాధించి పోటీకి సమాయత్తమవుతుంది. హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. 1994లో మొదటిసారిగా ఆయన కోదాడ నియోజకవర్గంలో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 1999, 2004లలో జరిగిన ఎన్నికల్లో కోదాడ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆతరువాత హుజూర్‌నగర్ నియోజకవర్గానికి వెళ్లి 2009, 2014, 2018 ఎన్నికల్లో విజయం సాధించారు. 2019లో ఎమ్మెలేయ పదవికి రాజీనామా చేసి నల్లగొండ ఎంపిగా పోటీ చేసి గెలుపొందారు. 2015 నుంచి 2021 వరకు టిపిసిసి అధ్యక్షుడిగా పనిచేశారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంలో గృహనిర్మాణశాఖ మంత్రిగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో కూడా పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, యుపిఎ ప్రభుత్వాన్ని ఒప్పించడంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రముఖ పాత్ర పోషించారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 1999,, 2004, 2009, 2014లలో నల్లగొండ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009 నుంచి 2014 వరకు రాష్ట్ర ఐటి కమ్యూనికేషన్ క్రీడల శాఖ మంత్రిగా పనిచేశారు. 2014 శాసనసభ రద్దు వరకు సిఎల్‌పి ఉప నేతగా ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై చేపట్టిన సకలజనుల సమ్మె సందర్భంగా కోమటిరెడ్డి మంత్రి పదవికి రాజీనామా చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, కె.రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంలో మంంత్రిగా పనిచేసి సేవలందించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నుంచి ఎంపిగా కోమటిరెడ్డి గెలుపొందారు. వేముల వీరేశం నకిరేకల్ నియోజకవర్గం నుంచి 2014లో టిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థి సంఘ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారు. తెలంగాణ ఉద్యమంలో కూడా పాల్గొన్నారు. ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొని నకిరేకల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు టికెట్‌ను సాధించారు. మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుందూరుజానా తనయుడు కుందూరు జయవీరారెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసిన ఆయన తండ్రి బాటలో నడిచేందుకు రాజకీయ రంగప్రవేశం చేశారు. గత కొంత కాలంగా వ్యాపారపరంగా స్థిరపడ్డారు. జానారెడ్డి శాసనసభ ఎన్నికల బరి నుంచి నిష్క్రమించడంతో జయవీరారెడ్డి పోటీ చేసేందుకు ముందుకు వచ్చారు. ప్రజలకు సేవ చేసేందుకు నియోజవకర్గ ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేసేలా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆలేరు నియోజకవర్గం నుంచి బీర్ల అయిలయ్య ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు. ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘంలో వివిధ హోదాలలో ఆయన పనిచేశారు. విద్యార్థులు సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. యాద్రాది భువనగిరి జిల్లాకు చెందిన అయిలయ్య 2006లో సైదాపురం గ్రామసర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 2013లో యాదాద్రి పట్టణ ఎంపిటిసిగా గెలుపొందారు. 2018లో కాంగ్రెస్‌పార్టీ ఆలేరు ఇన్‌చార్జిగా నియామకమయ్యారు. ప్రస్తుతం టిపిసిసి జనరల్ సెక్రెటరీగా పనిచేస్తున్నారు. బీర్ల పౌండేషన్‌ను స్థాపించి చైర్మన్‌గా వ్యవహరిస్తూ పలు సామాజిక సేవా కార్యక్రమాలను ఇప్పటికీ చేపడుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొంది ప్రజలకు మరింత సేవ చేసేందుకు అయిలయ్య నిర్ణయించుకున్నారు. టికెట్లు ఖరారు కావడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో అభ్యర్థులు ప్రచార హోరును ముమ్మరం చేయనున్నారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను ప్రజలకు తెలియపర్చి చైతన్యపర్చనున్నారు. బిఆర్ఎసన మ్యానిఫెస్టో ఆచరణలో సాధ్యం కాదనే విషయాన్ని కూడా ప్రజలకు వివరించి ఎన్నికల్లో విజయం సాధించేలా కాంగ్రెస్ అభ్యర్థులు కార్యాచరణ ప్రణాళికతో ముందకు పోతున్నారు. కాగా కాంగ్రెస్, సిపిఐ పొత్తు ఖరారైంది. రెండు స్థానాల్లో సిపిఐకి పోటీ చేసే అవకాశం కాంగ్రెస్ కల్పించింది. మునుగోడు, మిర్యాలగూడెం సిపిఎం అభ్యర్థులను ఖరారు చేసేందుకు ఇరు పార్టీల నాయకుల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఒకటి రెండు రోజుల్లో ఈ రెండు స్థానాల్లో పొత్తు, అభ్యర్థుల ఖరారు విషయమై స్పష్టత రానుంది. ఏది ఏమైనప్పటికీ ఈ ఎన్నికల్లో వామపక్షాలు కాంగ్రెస్ వెంటే నడిచేందుకు నిర్ణయించకున్నాయి.

## వేడెక్కిన హుజూర్‌నగర్ రాజకీయం

మొదటి పేజీ తరువాయి

మరోసారి ఆయన హుజూర్‌నగర్ అసెంబ్లీ స్థానానికే పోటీ చేస్తానని పార్టీకి తెలియజేయడంతో శనివారం హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ కాంగ్రెస్ అధిష్టా నం ఆయన్ను ప్రకటించింది. హుజూర్‌నగర్ నియోజకవర ్గంగా 2014లో ఏర్పడిన దగ్గర నుంచి ఇక్కడ జరిగిన రెండు సాధారణ ఎన్నికల్లో ఆయన తిరుగు లేని విజయం సాధించారు. అయితే 2018లో జరిగిన సాధారణ ఎన్నికల్లో హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా గెలుపొంది ఆ తర్వాత కొన్ని పరిస్థితుల కారణంగా ఇక్కడ రాజీనామా చేసి నల ్లగొండ ఎంపిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి ఆయన అక్కడ కూడా విజయం సాధించాడు. ఆయన రాజీనామాతో హుజూర్ నగర్ అసెంబ్లీకి ఉప ఎన్నిక జరగ్గా ఈ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా ఆయన సతీమణి అయిన కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పోటీ చేయగా ఉ త్తమ్‌కుమార్‌రెడ్డి చేతిలో మొదటిసారి పోటీ చేసి 7వేల స్వల్ప ఓట్ల తేడాతో ఓడిన నాటి టిఆర్ఎస్, నేటి బిఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి రెండవసారి 40వేల ఓట్ల పైచిలుకు మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎమ్మెల్యేగా శానంపూడి సైదిరెడి ్డ గెలిచిన దగ్గర నుండి ఈ నియోజకవర ్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటా పోటీ రాజకీయాలతో రాజకీయ యుద్ధం నడుస ్తుంది.

### గెలుపు కోసం ఇరు నేతల కుస్తీ....

2024 అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా వచ్చే నెల నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులైన నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శానంపూడి సైదిరెడ్డిలు తీవ్రంగా పోటా పోటీగా ప్రయత్నిస్తున్నారు. ఇరువురు నేతలిద్దరూ ఇప్పటికే నియోజకవర్గంలోని ఆ పార్టీల ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులతోపాటు 7 మండలాల్లోని బూత్ కమిటీల సభ్యులతో పలుమార్లు సమన్వయ సమావేశాలు ఏరా ్పటు చేసి ఎన్నికల్లో అనుసరించాల్సి న వ్యూహాలపై సమీక్ష సమావేశాలు కూడా నిర్వహించారు. తను అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం కెసిఆర్, కెటిఆర్‌ల సహకారంతో నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేశానంటూ ప్రస్తుత ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నియోజకవర్గంలో విస్తృత సుడిగాలి పర ్యటన చేస్తూ ప్రతి కార్యకర్తతో ఆయన నిత ్యం అందుబాటులో ఉంటున్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా పాల్గొనడం, అలాగే పార్టీ కార్యకర్తలు ఎవరైనా ఆరోగ్య సమస ్యలతో బాధ పడుతుంటే వారి వైదా ్యనికి సిఎం సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందించడంతోపాటు పార్టీ సభ్యత్వం ఉన్న కుటుంబాలు అలాగే రైతులకు గ్రూప్ ఇన్సూ రెన్స్ ఆర్థిక సహాయాన్ని అందిస్తూ రేయనక, పగలనక నియోజకవర్గంలో కలియతిరుగుతూ ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కంటే ముందున్నారు. మొదటిసారి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతిలో 7వేల స్వల్ప ఓట్ల తేడాతో ఓడి ఉప ఎన్ని కల్లో గెలిచిన తాను ఈసారి ఎలాగైనా రాష్ట్ర కాంగ్రెస్‌లో ముఖ్యనేతగా ఉన్న ఉత ్తమ్ కుమార్‌రెడ్డిని ఓడించి ఎలాగైనా గెలవాలని ఆయన ప్రయత్నిస్తున్నారు. ఇక ప్రస్తుత ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈసారి కూడా హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి హా ట్రిక్ విజయం నమోదు చేయడంతోపాటు రాష్ట్రంలో ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకు రావడానికి శ్రమిస్తున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతలతో, ప్రజా ప్రతినిధులతో ఆయన సైతం సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ గత ఎని ్నకల్లో అధికార బిఆర్ఎస్ ఇచ్చిన హామీలలో అమలు చేయని వాటిని ఎత్తిచూపుతూ





టిఆర్ఎస్ ప్రభుత్వం స్థా నిక ఎమ్మెల్యే అవినీతిమయంగా మారారని విమర్శిస్తూ నియోజకవర్గ ప్రజలను ఆకర్షిస్తున్నారు. ప్రజా వ్యతిరేక బిఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికల్లో ఓటమి య మని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని ఆయన నియోజకవర ్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలకు వివరిస్తున్నారు.

### అభివృద్ధి నిధులు ఇస్తామంటూ ఇతర పార్టీ నేతలను చేర్చుకుంటున్న వైనం ..

ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలని ప్రధాన పార్టీల ఇరునేతలైన ఉత ్తమ్‌కుమార్‌రెడ్డి, శానంపూడి సైదిరెడ్డి పరస్పరం ఇతర పార్టీల ప్రజా ప్రతినిధులను తమపార్టీలో చేర్చుకోవడానికి గత కొంతకాలంగా తమ అభివృద్ధి పథకాలను, నిధులను ఎరగా చూపుతూ పార్టీ ఫిరాయింపులకు ప్రోత ్సహిస్తూ తమ గెలుపే లక్ష్యంగా నియోకవర్గంలో పని చేస్తున్నారు. ఇరు పార్టీల ఆకర్ష్ పథకాలతో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు ఎపుడు ఏ పార్టీలో ఉంటారో చెప్పలేని పరిస్థితి ఉంది. అంతేగాకుండా బిజెపి, సిపిఎం, సిపిఐ, టిడిపి, వైతేపాల పార్టీలకు చెందిన వారిని తమ పార్టీలోకి ఆకర్షిస్తూ పార్టీ బలాన్ని పెంచుకుంటూ ఎన్నికల్లో నెగ్గడమే లక్ష ్యంగా రాజకీయ ఎత్తుగడలను ఇరువురు నేతలు వేస్తున్నారు.

### ఓజో ఫౌండేషన్ పిల్లుట్ల రఘు సైతం బరిలో..

గత రెండు సంవత్సరాలుగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఓజో ఫౌండేషన్ తరపున సేవా కార్యక్రమాలు, పేదలకు ఆర్థిక సహాయంవంటి కార్యక్రమాలతో నియోజకవర్గానికి చెందిన స్థానికుడు పిల్లుట్ల రఘు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. గత కొంతకాలంగా నియోజకవర్గంలో తనకంటూ కొంత అనుచరవర్గాన్ని ఏర్పాటు చేసుకున్న ఆయన ప్రధాన పార్టీల నుంచి పోటీ చేసేందుకు టికెట్‌కై ప్రయత్నించి విఫలం కావడంతో ఇటీవల ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరి పోటీకి సిద్ధంగా ఉన్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులకు దీటుగా బిసి సామాజిక వర్గానికి చెందిన తాను పోటీ చేస్తున్నానని త నకు ఒక అవకాశం ఇవ్వాలని ఆయన నియోజవర్గ ప్రజలను కోరుతున్నారు. తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా మారుస్తానని ఆయన హామీ ఇస్తున్నారు. ఓజో ఫౌండేషన్ రఘు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున పోటీ చేస్తే తమ పార్టీలోని బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఓట్లకు ఎక్కడ గండిపడుతుందోనని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల ఇరువురు నేతలు ఆందోళన చెందుతున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ఈసారి హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా జరగనున్నాయని ఈ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఎన్నికల వేళ ..మేనిఫెస్టో భళా

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల వేళ మేనిఫెస్టో భళా అంటున్నారు. ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలన్నీ అభ్యర్థులు ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు సమాయత్తం అవుతున్నారు. ఈ మేనిఫెస్టో ప్రజలను మోసం చేసేలా మభ్యపెట్టేలా ఉందని బిజెపి, కాంగ్రెస్ నాయకులు తీ వ్రంగా విమర్శిస్తున్నారు. మరోసారి ప్రజలను మోసంచేసి అధికారంలోకి వచ్చేందుకు సిఎం కెసిఆర్ ప్రయత్నిస్తున్నారని ప్రతిపక్ష నాయకులు విమర్శిస్తునా ్నరు. కెసిఆర్ మాటలను ప్రస్తుతం ప్రజలు నమ్మే పరిస్థితి లేదంటున్నారు. కాంగ్రెస్ గా ్యరంటీలను కెసిఆర్ కాపీ కొట్టారని ఆ పార్టీ అగ్ర నాయకులు అంటున్నారు. దళితబంధును కొనసాగించనున్నట్లు, బిసిలకు మరిన్ని పథకాలను అమలు చేయనున్నట్లు, మైనార్టీ జూనియర్ కళాశాలలను డి గ్రీ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేయనున్నట్లు కెసిఆర్ విడుదల చేసిన మేనిఫెస్టోలో పేర్కొన్నారు. గిరిజన తండాలకు స్వయం పాలన ఇవ్వనున ్నట్లు, కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అనే పేరుతో పేదలకు రూ.5లక్షలు బీమాసౌకర్యం కల్పించనున్నట్లు పేరొ ్కన్నారు. అన్నపూర్ణ పథకం పేరుతో తెలుపు రేషన్ కార్డులు కలిగిన వారందరికీ సన్నబియ్యం ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారు. ఆసరా పింఛన్లను రూ.5 వేలకు పెంచుతున్నట్లు, దివ్యాంగుల పెన్షన్లు రూ.6 వేలు ఇవ్వనున్నట్లు స ్పష్టం చేశారు. ప్రస్తుతం సంవత్సరానికి ఎకరానికి దళితబంధు కింద రూ.10వేలు చెల్లిస్తుండగా రూ.16 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. సౌభాగ్యలక్ష్మి పేరుతో మహిళలకు నెలకు రూ.3వేలు ఆర్థిక సహాయం అందించనున్నట్లు, ఆరోగ్యశ్రీ కింద రూ.15 లక్షలు వైద్య సదుపాయం, కెసిఆర్ ఆరోగ్యరక్ష కింద రూ.15లక్షలు వైద్య సౌకర్యం కల్పించనున్నట్లు మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అగ్ర వర్ణాల పేదలకు రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రతి నియోజకవర్గంలో ఒక రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సిపిఎస్‌పై ఉన్నతస్థాయి కమిటి నియమించనున్నట్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేలా మహిళ సంఘాలకు పక్కా భవనాలు నిర్మించనున్నట్లు కెసిఆర్ మేనిఫెస్టోలో పేర్కొన్నారు. పోడు భూములపై హక్కు కల్పించనున ్నట్లు స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగపడేలా మేనిఫెస్టో ఉందని, ప్రజలంతా స్వాగతిస్తున్నారని అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు పేరొ ్కంటున్నారు. ప్రతిపక్షాలు కావాలని విమర్శలు చేస్తున్నాయని అంటున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే కాంగ్రెస్, బిజెపి నాయకులు తప్పుగా మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ నాయ కులు పేర్కొంటున్నారు. జనాకర్షణ అంశాలను ఎవరైనా ఆదరిస్తున్నారంటున్నారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదివారం 51 మందికి బి ఫారాలు అందజేశారు. నేడు రేపు మిగిలిన వారందరికీ బి ఫాంలు అందజేయనున్నారు. హైద్రాబాద్‌లో జరిగిన మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యుల సమావేశంలో ఎన్నికల్లో అనుసరించాల్సి న వ్యూహాలను కెసిఆర్ వారికి దిశ నిర్ధేశం చేశారు. మేనిఫెస్టోలోని అంశాలన్నీ విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

# చంద్రబాబు అక్రమ అరెస్ట్ ఖండిస్తూ నిరసన ర్యాలీ

*హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 15:*

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ నిరసిస్తూ హాలియాలో అఖిల పక్షం అధ్వర్యంలో చంద్ర బాబు అభిమానులు ఆదివారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముప్పా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ చంద్రబాబును ఎలాంటి అధారాలు లేకుండానే అక్రమంగా అరెస్ట్ చేసి 73 సంవత్స రాల వయస్సులో జైల్లో పెట్టడం సరైన వసతులు లేకపోవడం వల్ల వారి ఆరోగ్యం ఆందోళన కలిగి స్తుందని జగన్ ప్రభుత్వం రాజకీయ కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. హత్య నేరాలు చేసిన వారు స్వేచ్ఛగా ప్రజల మధ్య తిరుతుంటే ఏపాపం ఎరుగని బాబును సరైన అధారాలు చూపకుండానే అరెస్ట్ చేసి హింసిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం బాబును వదిలిపెట్టాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు రామాలయం నుంచి ఆర్‌టీసీ బస్టాండ్, సాగర్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించారు. తదుపరి అభిమానులు సంకేళ్ల వేసుకొని తమ నిరసన తెలిపారు. కార్య క్రమంలో మాజీ ఎంపీపీ చేకూరి హనుమంతు రావు, కౌన్సిలర్లు వర్ర వెంకటరెడ్డి, అన్నెపాక శ్రీనివాస్, చెన్ను దొనిమిక్, రావిళ్ల చెన్నయ్య, కుక్కట్ల రాము, మధుబాబు, శ్రీనివాస్, బందిలి పెదసైదులు, టౌన్ అధ్యక్షులు రామస్వామి, నర్సింహ్ రెడ్డి, వెంకన్న, ముత్యంరెడ్డి, నర్సింహారావు, మద్దుకూరి రాంబాబు, బాంబుల వెంకటేశ్వర్లు, చిరుమామిళ్ల శ్రీనివాస్‌రావు, ముజ్జ శ్రీహరి, బల్లు సుబ్బారావు, బీమేశ్వర్‌రావు, ముసలయ్య, ప్రకాష్‌రావు, దుర్గాప్రసాద్, చేగొండి కృష్ణ, రామకృష్ణ, నారాయణరావు, వెంకటేశ్వర్ రావు, శ్రీను, అరవింద్, సత్యనారాయణ, ఒంకారం, నారాయణ, ప్రశాంత్, సాయిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.







## దుర్గాదేవి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు

*బీబీనగర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త*

బీబీనగర్ మండల వ్యాప్తంగా దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంతో పాటు కొండమడుగు, రాయరావుపేట, నెమరుగొమ్ముల, గూడూరు, రాఘవాపురం, వెంకిర్యాల, మక్త అనంతారం తదితర గ్రామాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ఉదయం నుంచి అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. రాయరావుపేట గ్రామంలో సర్పంచు బొర్ర సంతోష రమేష్ దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కొండమడుగు గ్రామంలో సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, నాయకులు చింతల సుదర్శన్‌రెడ్డి, వాకిటి చంద్రశేఖర్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా బీబీనగర్‌లో ఏర్పాటు చేసిన ఉత్సవ విగ్రహానికి బిజెపి జిల్లా అధ్యక్షులు పివి.శ్యామ్‌సుందర్‌రావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ఘనంగా దేవినవరాత్రులు

*హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 15:*



దేవినవరాత్రి ఉత్సవాలను హాలియా మున్సిపాలిటీలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ స్వయంభూ వెంకటేశ్వరస్వామి అలయంలో, బొడ్రాయిబజార్‌లో నవగణపతి యూత్ అధ్వర్యంలో, రామా లయంలో, శివాలయంలో, సాయిమందిరంలో అమ్మవారు శ్రీ బాలాత్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో కేసీఆర్ దళం జిల్లా అధ్యక్షులు ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి, తెలపోలు శేఖర్, సక్రునాయక్, నవగణపతి యూత్ సభ్యులు జిల్లబోయిన విజయ్, పిల్లి వెంకట్, సురభి హరిబాబు, శంకర్, కరెంట్ల నర్సింహ్, బుర్రి సందీప్, కళ్యాణ్, పెంచలయ్య, ప్రకాష్, శంకర్‌చారి, నవీన్, వినోద్, సాయిదీప్, విజయ్, ప్రవీణ్, మధు, ఎస్‌వీఎస్ యూత్ సభ్యులు చందు, చరణ్, మణి, మధు, ప్రేమ్, శివశంకర్, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా దుర్గాదేవి నవరాత్రోత్సవాలు ప్రారంభం

*చౌటుప్పల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలంలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి నవరాత్రోత్సవాలు ఆదివారం కన్నుల పండుగగా ప్రారంభమయ్యాయి. స్థానిక సీతారామచంద్ర స్వామి దేవాలయంలో దుర్గాదేవి ఉత్సవాల సందర్భంగా దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ ఊడుగు మల్లేశం, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ, ఉప్పల కృష్ణ, కుసుమ, బొడిగె బాలకృష్ణ, తాడూరి పరమేష్, పోలోసు శ్రీధర్‌బాబు, క్కులక నర్సింహ్, బోనగిరి శ్రీనివాస్, వర్కాల రవి, చింతల తిరుమల్‌రెడ్డి, ఊడుగు రమేష్, గంగాపురం శ్రీనివాసులు, చింతకింది సంపత్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మామిడి శివ కుమార్, మునుకుంట్ల రమేష్‌గౌడ్, పోటుజు మారయ్యచారి, పెద్ది సుధాకర్‌శర్మ, కిషోర్‌శర్మ తదితరులున్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ విగ్రహా ప్రతిష్టాపన వేడుకలు

*చౌటుప్పల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెంలో శ్రీశ్రీశ్రీ పిరంగిపురం ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవ వేడుకల్లో భాగంగా రెండో రోజు ఆదివారం హోమం, దాన్యవాది వాసము, పుష్పాది వాసము, ఫలాది వాసము, శెయ్యది వాసము కార్యక్రమాలను వేద పండితులు అత్యంత కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకల్లో కౌన్సిలర్ బండమీది మల్లేశం, మాజీ సర్పంచు ఎ ర్రగోని నర్సింహ్, దివీస్ జిఎం పెండ్యాల సుధాకర్, శివప్రసాద్, అంకిరెడ్డిగూడెం సర్పంచు ముద్దం సుమిత్ర సత్తయ్య, సాయిరాం, ఊదరి నర్సింహ్, ఎర్రగోని లింగస్వామి, సత్తయ్య, మల్లేశం, నరేష్, శంకర్, దివీస్ ఉద్యోగులు తదితరులున్నారు.



## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు టైం పాఠశాల విద్యార్థిని ఎంపిక

*హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 15:*



అండర్-14 విభాగంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని గీత ఎంపికైంది. ఈనెలలో మహబూబ్‌నగర్‌లో జరగబోయే పోటీలలో ఉమ్మడి నల్లగొండ జట్టు నుంచి గీత పాల్గొనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి, డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డిలు తెలిపారు. విద్యార్థిని ఎంపిక పట్ల పీఈటీలు చంద్రశేఖర్, పరమేష్, శ్రవణ్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేయాలి

*బీబీనగర్, అక్టోబర్ 15 పభాతవార్త*



భువనగిరిలో నేడు నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డిలు కోరారు. మండల కేంద్రంలో ఆశీర్వాద సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించి సభ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్ల డుతూ ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసిఆర్ పాల్గొంటారని, మూడో సారి భువనగిరిలో బిఆర్ఎస్ జెండా ఎగురవేసి పైళ్ల శేఖర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆకుల ప్రభాకర్, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## గుండెపోటుతో బిఆర్ఎస్ కౌన్సిలర్ రాజ్యలక్ష్మీ భర్త బత్తుల స్వామి మృతి

*చౌటుప్పల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీ రెండోవార్డు కౌన్సిలర్ బత్తుల రాజ్యలక్ష్మీ భర్త, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బత్తుల స్వామిగౌడ్(48) ఆదివారం గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఆయన మృతి పట్ల ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, పలువురు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు తీవ్ర ది గ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రాచకొండలో సత్తి భవాని మాత దేవస్థానం ప్రతిష్ట

*సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం కడీలబావితండాలో శ్రీ సత్య భవాని మాత దేవస్థాన ప్రతిష్టా కార్యక్రమాన్ని ఆదివారం కాట్రోతు దీప్లా, మన్నులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ హిమాలయ గురు మురళీకృష్ణ, రాచప్ప సమితి అధ్యక్షులు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యజ్ఞం, హోమాలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కాట్రోతు శ్రీను, గణేష్, జగన్ తదితరులున్నారు.

# పోటీ పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం విఫలం

*నడిగూడెం, అక్టోబర్ 15 ప్రభాతవార్త*

టిఎస్‌పిఎస్‌సి పోటీ పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని గ్రూప్‌-2 పరీక్ష రద్దుకావడంతో మనస్తాపానికి గురైన ప్రవల్లిక ఆత్మహత్యకు పాల్పడిందని టిఎస్‌పిఎస్‌సి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేస్తూ డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన నడిగూడెంలో ఆదివారం టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌ జనార్ధన్‌రెడ్డి దిష్టిబొమ్మను నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిశోర్‌ మాట్లాడుతూ నిరుద్యోగులు పేపర్ల లీకేజి, పరీక్షల రద్దుతో తీవ్రంగా నష్టపోయారని పరీక్షల వాయిదాతో కోచింగ్‌లకు వెళ్లిన నిరుద్యోగులు ఇంటిముఖం పడుతున్నారన్నారు. ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు చేస్తూ నిరుద్యోగ యువతను మభ్యపెడుతుందన్నారు. ఉద్యోగ క్యాలెండర్‌ను ప్రకటించి ఉద్యోగాలను భర్తీ చేయాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి యువతను మోసం చేసిందన్నారు. 80 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసి భర్తీ చేయడంలో నిర్లక్ష్యం వహించిందన్నారు. ప్రవల్లిక కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ నాయకులు కెసగాని భద్రయ్య, జమ్మి ఎల్లయ్య, అంజి, రాం బాబు, చైతన్య, వినోద్‌, శ్రీకాంత్‌, తిరుమలేష్‌, తదితరులు పాల్గొన్నారు.



# ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

*కోదాడ రూరల్‌ ప్రభాతవార్త:*

నిరుద్యోగి ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని రాబోయే ఎన్నికలలో యువత నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని టీఎస్‌ యుఒయు అధ్యక్షులు ఎన్‌ఎం శ్రీకాంత్‌ యాదవ్‌ అన్నారు. శనివారం రాత్రి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీలకు అతీతంగా కొవొత్తులతో నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు ఎన్‌ఎం శ్రీకాంత్‌ యాదవ్‌ అన్నారు, బీఎస్పీ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్‌, సామాజిక కార్యకర్త కొల్లు వెంటేశ్వరరావు, పోడుగు హుస్సేన్‌, ఐటిడిపి కార్యదర్శి వివేకానందులు పాల్గొని ప్రవళికకు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఆశల చితికి లీకుల నిప్పంటించి నిరుద్యోగులను పాడెలెక్కిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ మూర్ఖపు విధానం, టీఎస్పీఎస్సీ నిర్లక్ష్యం వల్లనే నిరుద్యోగులకు ఉద్యోగాలు రాక మానస్తాపానికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవళిక కుటుంబానికి పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్‌ చేశారు. టీఎస్పీఎస్సీ బోర్డ్‌ నిర్వహించిన ఒక్క ఎగ్జామ్‌ కూడా పారదర్శకంగా జరగలేదని అన్నీ తప్పులతడకలుగానే జరిగాయని టీఎస్పీఎస్సీ బోర్డును వెంటనే ప్రక్షాళణ చేయాలని వారు డిమాండ్‌ చేశారు. కెసిఆర్‌కు పార్టీ మీద నాయకుల మీద ఉన్న శ్రద్ధ నిరుద్యోగుల మీద లేదని రాబోయే ఎన్నికల్లో నిరుద్యోగులందరు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్‌ కుమార్‌, హరీష్‌ యాదవ్‌, గోపాల స్వామి యాదవ్‌, శివాజీ నాయక్‌, ఆనంద్‌, బోస్‌, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్‌ఎస్‌ హ్యాట్రిక్‌ విజయం సాధించాలని ఎమ్మెల్యే సతీమణి ఇందిర ప్రత్యేక పూజలు

*కోదాడ రూరల్‌ ప్రభాతవార్త:*



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్‌ఎస్‌ హ్యాట్రిక్‌ విజయం సాధించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌ మరోసారి విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ స్థానిక బ్రాహ్మణ భవన్‌లో దేవీ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహానికి ఎమ్మెల్యే బొల్లం సతీమణి ఇందిరా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిచారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రికి అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా లబ్ధిదారులకే అందజేస్తున్న ఎమ్మెల్యేను తిరిగి రెండోసారి గెలిచేందుకు ఆశీస్సులు అందజేయాలని పూజలు నిర్వహించారు.

## ఫోటోగ్రాఫర్స్‌ మండల నూతన కమిటీ ఎన్నిక

*అనంతగిరి ప్రభాతవార్త:*



ఫోటోగ్రాఫర్స్‌ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కుక్కట్ల లాలు ఆధ్వర్యంలో మండల నూతన అధ్యక్షుడిగా బానోతు శంకర్‌ నాయక్‌, ప్రధాన కార్యదర్శిగా వెంకటసాయి, ఉపాధ్యక్షుడు దామోదర్‌ రెడ్డి, కోశాధికారి అన్వర్‌, నియమిస్తూ ఈ సందర్బంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్‌కి తన వంతు సహాయ సహాకారాలు ఎల్లవేళలా ఉంటాయని, ఆధునిక టెక్నాలజీ రంగంలో మంచి మెలకువలతో ముందుకు వెళ్తున్న ఫోటోగ్రఫీ జీవితంగా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ లక్ష్మణ్‌, జిల్లా కుటుంబ భరోసా ఇన్చార్జి గొట్టం రవి, జిల్లా సలహాదారులు హుస్సేన్‌, మాజీ అధ్యక్షులు హర్షబాలు, పలువురు ఫోటోగ్రాఫర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సాగర్‌ చెక్‌ పోస్ట్‌ వద్ద నగదు పట్టివేత

*నాగార్జునసాగర్‌, అక్టోబర్‌ 15, ప్రభాతవార్త:*

ఎన్నికల విధులలో భాగంగా పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా నాగార్జునసాగర్‌ బార్డర్‌ చెక్‌ పోస్ట్‌ వద్ద మాచర్లకు చెందిన నరసింహారావు అనే వ్యక్తి వద్ద నుండి రూ.1,44,300లు ఎలాంటి ఆధారాలు లేని నగదును మొత్తాన్ని సీజ్‌ చేయడం జరిగిందని ఎస్‌ఐ సంతప్‌ గౌడ్‌ తెలిపారు.






## మండలంలో దేవినవరాత్రుల వేడుకలు ప్రారంభం

*నడిగూడెం, అక్టోబర్‌ 15 ప్రభాతవార్త*



మండలంలో ఆదివారం దేవినవరాత్రుల వేడుకలు ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు ఈ వేడుకలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని రత్నవరం గ్రామంలో హరిహరక్షేత్రంలో చేపట్టిన దేవినవరాత్రుల వేడుకల్లో భాగంగా అమ్మవారికి అభిషేకాలు, కుంకుమపూజలు నిర్వహించారు. పట్టువస్త్రాలతో అలంకరణ చేసి వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య పూజలు చేపట్టారు. భక్తులు పెద్దసంఖ్యలో వేడుకలను తిలకించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. రోజుకో అవతారంలో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. నడిగూడెం, చాకిరాల, శ్రీరంగాపురం, సిరిపురం, వల్లాపురం, రామాపురం, తదితర గ్రామాల్లోఈ వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## ప్రవళిక మరణంపై కొవ్వొత్తుల ర్యాలీ

*మునగాల, అక్టోబర్‌ 15, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఆత్మహత్యకు పాల్పడ్డ మర్రి ప్రవళిక మరణంపై కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలోని ప్రభుత్వ వైద్యశాల నుండి గణపవరం ఫ్లైఓవర్‌ బ్రిడ్జి వరకు ర్యాలీ నిర్వహించి బ్రిడ్జి నందు సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అద్యక్షులు కోటా మన్మదుడు, జనసేన మండల అద్యక్షులు బాదే అంజి, మండల బీఎస్పీ నాయకులు రామకృష్ణ, రామకృష్ణ, చిట్టిబాబు, నవీన్‌, పండు, జ్యోతి బస్‌, సైదిబాబు, గోపి, నరేస్‌ పాల్గొన్నారు.

## ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు

*మునగాల, అక్టోబర్‌ 15, ప్రభాతవార్త:*



మండలంలో దేవి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఆదివారం ఘనంగా ప్రారంభమైనవి, ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి విగ్రహాలను బాణాసంచా కాలుస్తూ డపుకు వాయిద్యాల మధ్య వేదికల వద్ద ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని కనకదుర్గ దేవాలయంలో ఉత్సవాల్లో బాగంగా మొదటి రోజు అమ్మవారిని బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## విద్య వైద్యం ఉపాధి కల్పించడంలో పాలకులు విఫలం - ఏఐవైఎఫ్

గరిడేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, ఉపాధి కల్పించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు పంగ సైదులు అన్నా రు. గరిడేపల్లిలో ఆదివారం జరిగిన అఖిలభారత యువజన సమాఖ్య మండల కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతు రాష్ట్రంలో విద్య,వైద్యం, ఉపా ధిని కల్పించడంలో పెద్ద కుంభకోణం జరుగుతుందని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లో వరంగల్‌కు చెందిన విద్యార్థిని ప్రవల్లిక ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. ప్రవల్లిక మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. రాసిన పరీక్షలు రద్దయ్యి, చదివిన చదువులు వృధా అవుతున్నాయని యువతీ యువకులు మదనపడుతున్నారని తెలిపారు. కేం ద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులతో ఆటలాడుకుంటున్నారని ఆరోపించారు. ఈనెల 29,30వ తేదిలలో హైదరాబాద్ లో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు బొడ్డిపల్లి నరేష్, మండల కార్యదర్శి మెండు లింగరాజు, మండల కమిటి సభ్యులు జానపాటి పృథ్వీరాజ్, ఎస్‌కె రహీం, ఈద మధు, పంగ వే ణు, అలీమ్, రమణ, గోపి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో అటెండర్ మృతి

గరిడేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



మండల కేంద్రమైన గరిడేపల్లి తహసిల్దార్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ హుస్సేన్(57) ఆదివారం గుండెపోటుతో మరణించాడు. గత 12 సంవత్సరాలుగా గరిడేపల్లి తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న హుస్సేన్ ఇటీవల కొంత అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం కూడా విధులు నిర్వహించిన హుస్సేన్ ఆదివారం గరిడేపల్లిలోని తన నివాసంలో అకస్మాత్తుగా గుండెపోటుతో చనిపోయినట్లు కుటుంబసభ్యులు తెలిపా రు. హుస్సేన్‌కు భార్య ముగ్గురు కుమారులున్నారు. హుస్సేన్ స్వగ్రామమైన హుజూర్‌నగర్ మండలంలోని లక్కవరం గ్రామానికి మృతదేహాన్ని తరలించారు. హు స్సేన్ మృతి పట్ల గరిడేపల్లి తహసిల్దార్ కవిత, ఇతర అధికారులు శ్రీకాంత్, జాన్‌ఖాన్‌తో పాటు కార్యాలయం సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

## చంద్రబాబును విడుదల చేయాలంటు నిరసన

గరిడేపల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టును ఖండిస్తు మండలంలోని తాళ్లమొల్కాపురం గ్రామంలో సంకెళ్లతో టిడిపి నాయకులు ఆదివారం రాత్రి నిరసన తెలిపారు. ఈసందర్భంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ మండవ వెంకటేశ్వర్లు మాట్లాడుతు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు ఈ వినూత్న నిరసన చేపట్టినట్లు తెలిపారు. కేవలం కక్ష సాధింపు చర్యలో భాగంగా చంద్రబాబును అరెస్టు చేశారని, ఆయనను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జైలులో అనారోగ్యంతో బాధపడుతున్న చంద్రబాబుకి మెరుగైన వైద్యం అందించకుండ ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. చంద్రబాబుకు ఏదైన జరిగితే జగన్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మికసంఘం రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకు రామయ్య, మండల రైతు సంఘం అధ్యక్షులు వట్టికూటి అంజయ్య, లింగయ్య, ధనంమూర్తి, కోట సాయి, అబ్బురం, వంశీ, జాన్, ప్రవీణ్ సైదులు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## సాగర్‌లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నాగార్జునసాగర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

పెద్దవూర ఉన్నత పాఠశాలలో 1979 80 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం నాడు నాగార్జునసాగర్‌లోని విజయ్‌విహార్ వసతి గృహంలోని సమావేశ మందిరంలో సమావేశమైనారు. నాలుగు దశాబ్దాల తర్వాత తమతో పాటు చదువుకున్న తోటి విద్యార్థులను చూసుకొని ఒకరికొకరు సంతోషాలను వ్యక్తం చేసుకున్నారు. వలు రాజకీయ వ్యాపార ప్రభుత్వ పదవులలో కొనసాగుతున్న వీరందరూ ఒక్కచోట కలుసుకొని వారి సొంత విషయాలను ఒకరికిఒకరు చర్చించుకున్నారు. ఆదివారం రోజంతా వీరందరూ కలిసిమెలిసి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యా బోధన చేసిన గురువులు వెంకటేశ్వర్లు రంగయ్యను ఘనంగా సన్మానించారు. ఈఅపూర్వ సమ్మేళనంలో గౌర వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ శర్మ, గుంటుక వెంకట్‌రెడ్డి, లచ్చిరెడ్డి, నరేందర్‌రెడ్డి, నర్సి రెడ్డి, అయ్యప్పరెడ్డి ప్రభావతి, లక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



## సాగర్‌లో ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు

నాగార్జునసాగర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్‌లో దసరా పండుగను పురస్కరించుకొని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పైలాన్‌కాలనీ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారిని బాల త్రిపుర సుందరిగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని పార్వతి దేవిగా అలంకరించి అర్చకులు దత్తు శర్మ పూజలు నిర్వహించారు. హిల్‌కాలనీ ఏలేశ్వర స్వామి దేవాలయంలో కాత్యాయని అమ్మవారిని బాలత్రిపుర సుందరిగా అలంకరించి అర్చకులు పవన్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జండా చెట్టువద్ద ఏర్పాటు చేసిన అమ్మవారివిగ్రహం వద్ద నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. హిల్‌కాలనీ బుద్ధవనం సమీపంలోని ముత్యాలమ్మ దేవాయలంలో డౌన్‌పార్క్‌వద్ద ఉన్న ముత్యాలమ్మ దేవాలయంలో పైలాన్ కాలనీలోని పోచమ్మ దేవాలయంలో బాలా త్రిపుర సుందరి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రారంభమైన శ్రీ కనకదుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలు

చిట్యాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పదో వార్డులో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో 13వ నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈనెల 23వ తేది వరకు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు కంబంపాటి సతీష్ బెల్లం, నవీన్, తీగల శివ, గుండూరి రామకృష్ణ, బోయ సురేష్, సిలువేరు రిశ్వంత్,లింగస్వామి, బత్తుల రమేష్, తీగల శ్రీకాంత్, దామనూరి రాజు, మణికంఠ తదితరులు ఉన్నారు.

## చింతపల్లిలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర దేవస్థానం ప్రాంగణంలో శ్రీదుర్గా దేవి శరన్నవరాత్రి దసరా ఉత్సవాలు ఆదివారం గ్రామ యువకులు దుర్గదేవి విగ్రహాన్ని ప్రతిష్టించి తొమ్మిది రోజులు అమ్మవారిని వివిధ రూపాలతో అలకరించి పూజలు నిర్వహించనున్నారు. మొదటిరోజు, ఆశ్వ యుజ శుద్ధ పాడ్యమి రోజున శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రులు మహోత్సవము సందర్భంగా గణపతి పూజ, అఖండ దీపారాధన, కలశస్థాపన, నవగ్రహారాధన, శ్రీదుర్గామాత ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు. అమ్మవారిని బాలత్రిపుర సుందరి దేవిగా, లేత గులాబీ రంగు చీరతో సుందరమైన బొమ్మలచే అలంకరించిన పంచామృతాలతో, అభిషేకాలు మరియు అష్టోత్తరాలతో, పుష్పాభిషేకాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. తదనంతం బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారికి అతి ప్రీతికరమైన నైవేద్యం పొంగిలిని సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్సవ కమిటీ సభ్యులు నవరాత్రులు అమ్మవారి దీక్ష తీసుకోవడం జరిగింది.

## విద్యార్థులపై లాఠీచార్జి దుర్మార్గం

### నిరుద్యోగ జెఎసి కన్వీనర్ చెరుకు సైదులు

కట్టంగూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

ప్రవళిక అనే గ్రూప్ వన్ అభ్యర్థిని గ్రూప్ వన్ పరీక్ష వాయిదా పడడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందని,ఈవిషయాన్ని తెలుసుకున్న నిరుద్యోగులు వేలాదిగా సూసైడ్ చేసుకున్న స్థలానికి బయలుదేరి వెళ్ళగా వారిపైన తెలంగాణ ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పి దాష్టికంగా అతికిరాతకంగా లాఠీచార్జ్ చేయడం దుర్మార్గమని విద్యార్థి నిరుద్యోగ జెఏసి నల్లగొండ జిల్లా కన్వీనర్ చెరుకు సైదులు విమర్శించారు. ఈమేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. నిధులు, నియామకాలతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే వాటిని విస్మరించి నిరుద్యోగులను వంచిందని, ఈ ఎన్నికల్లో విద్యార్థులు, నిరుద్యోగులు, యువత బిఆర్ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు.

## వెలిమినేడు మండల సాధన సమితి నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల రూరల్ , అక్టోబర్ 15 ప్రభాతవార్త

వెలిమినేడు మండల సాధన సమితి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.గౌరవాధ్యక్షునిగా దేశబోయిన నర్సింహ్మా, అధ్యక్షుడిగా పోలగోని శివప్రసాద్, ఉపాధ్యక్షులుగా ఆరూరి కళమ్మ, ప్రధానకార్యదర్శిగా పబ్బు చంద్రశేఖర్, సహాయ కార్యదర్శులుగా కూనూరు గణేష్, గోలి సాయికిరణ్, సభ్యులుగా పంది నరేష్, అంశల అనిల్, పోలగోని విజయ్ ప్రసాద్, గద్దం దత్తాత్రేయ, ఆడెపు మహేశ్, వద్దేపల్లి చింటు, చింతకింది మహేశ్, మేడి నరేష్, వెల్ది భానుప్రకాశ్ రెడ్డి, ఆరూరి శ్రీశైలం, ప్రజాపతి, నాతి నరేష్,కూరాకుల సుధీర్, ఉమ్మెంతల శివ, ఆరూరి పవన్, భరత సింహారెడ్డి, గుర్రం శివ,కంచుకొమ్ముల దయాకర్, మహ్మద్ ఇక్బాల్,మేడగోని సురేష్,మెరుగుమల్ల నానిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలిమినేడును మండలంగా చేసేంతవరకు దశల వారీగా పోరాటాలు చేయాలని మండల సాధన కమిటి ప్రకటించింది.సీపీఎం, కాంగ్రెస్, బిజెపి పార్టీలు వెలిమినేడు మండలాన్ని సాధించేందుకు మద్దతు ప్రకటించారన్నారు.మండలం సాధించే వరకు ఐకమత్యంగా ముందుకు సాగాలని వారు పేర్కొన్నారు.



# పేదల బతుకులు మారాలంటే ఏనుగు గుర్తుకు ఓటు వేయాలి

**-దాగిల్లా దయానందరావు,**

**విజయ్ ఆర్య క్షత్రియ**

*దేవరకొండ ప్రభాతవార్త:*



వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి దేవరకొండలో బహుజనుల సత్తా చాటాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాగిల్లా దయానందరావు, రాష్ట్ర ఎన్నికల వ్యవహారాల నిర్వహణ కమిటీ ఇన్చార్జి విజయ్ ఆర్య క్షత్రియులు అన్నారు. ఆదివారం పట్టణంలోని శక్రు తండా గ్రామపంచాయతీ వెళ్లే రోడ్డులో ఆ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్ధి డాక్టర్ వెంకటేష్ చౌహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికలలో పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బహుజనులు ఏకతాటిపైకి వచ్చి ఐక్యతతో ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. బీఎస్పీ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి జరగాలన్నా, ప్రజలకు న్యాయం జరగాలన్నా, సమస్యలు పరిష్కారం కావాలన్నా కేవలం బిఎస్పి చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తోనే సాధ్యమని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు బహుజన రాజ్యం సాధించుకొని మనల్ని మనమే పాలించుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్ధి వెంకటేష్ చౌహన్ మాట్లాడుతూ.. చదువుకున్న విద్యార్థిగా, గిరి జనులకు 10 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడి సాధించిన వ్యక్తిగా, తెలంగాణకు గిరిజన యూనివర్సిటీ సాధించిన ఉద్యమ నాయకునిగా మీ ముందుకు వచ్చానని, ఈసారి అసెబ్లీ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో దేవరకొండలో బహుజన సమాజ్ పార్టీని గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్, అభేందర్, జిల్లా అధ్యక్షుడు పోదారి సైదులు, జిల్లా ఇన్చార్జి పంబాల అనిల్‌కుమార్, మహిళ కన్వీనర్ గోస్కొండ కవిత, పోకల ఎలిజబెత్, నియోజకవర్గ కమిటీ నాయకులు, మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవళికది ముమ్మాటికి ప్రభుత్వ హత్య

**-బీజేపీ మండల ఉపాధ్యక్షుడు ఎర్ర బిక్షపతి**

*దేవరకొండ ప్రభాతవార్త:*



హైదరాబాద్ అశోక్ నగర్‌లో నిరుద్యోగ యువతి ప్రవళిక ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు ఎర్ర బిక్షపతి ఆదివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రవళికది ఆత్మహత్య కాదని, ఆమెది ప్రభుత్వ హత్య అని అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు పదే పదే వాయిదా వేయడం అవకతవకలతో అక్రమాలు చోటు చేసుకోవడంతో ప్రవళిక తన జీవితాన్ని అంతం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవళిక ఆత్మహత్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిరుద్యోగులకు భృతి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం వారి భృతి ఇవ్వలేదు, ఉద్యోగం ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తర్వాత ఏ ఉద్యోగ నియామక ప్రక్రియను సాఫీగా, పారదర్శకంగా, షెడ్యూల్ ప్రకారం నిర్వహించలేదని, దీని కారణంగానే యువతలో ఆందోళన నెలకొంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత సహనాన్ని పరీక్షిస్తూనే ఉందన్నారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని నిరుద్యోగుల ఆశలను నిలబెడుతుందని ఆయన పేర్కొన్నారు.

# చిరుమర్తికి బిఫామ్‌తో బిఆర్ఎస్ నేతల సంబరాలు

*కట్టంగూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం కెఇఆర్ ఆదివారం ప్రకటించిన బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫోస్టోలో సబ్బండవర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఉందని బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు పేర్కొన్నారు. ఆదివారం మండలకేంద్రంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సిఎం కెసిఆర్ చేతులమీదుగా బిఫామ్ అందుకున్న సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, ఎంపిపిసిల ఫోరం అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ బాబు, బిఆర్ఎస్ మండలనాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్, మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీను, నాయకులు మేకల రమేష్, ఊట్కూరి శంకర్, బొల్లెద్దు యాదయ్య, నోముల వెంకటేశ్వర్లు, పులిగిల్ల వెంకన్న, గాదెపాక కనయ్య, దేవరకొండ నరేష్, మేడి వెంకన్న, మాతంగి యాదయ్య, మేకల శివ, అంతటి రామకృష్ణ, పోగుల అంజయ్య, రాచకొండ యాదయ్య, జిల్లా యాదయ్య పాల్గొన్నారు.



# మాజీ జడ్పీటిసి నర్సింహను కలిసిన మాజీ ఎమ్మెల్యే వీరేశం

*కట్టంగూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త*



జిల్లా సీనియర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కట్టంగూర్ మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహను ఆదివారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశం పార్టీ శ్రేణులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వచ్చే ఎన్నికల్లో నకిరేకల్‌లో కాంగ్రెస్‌పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి, పెద్ది యాదగిరి, వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, ముక్కాముల శేఖర్, గట్టిగొర్ల సత్తయ్య, చెరుకు యాదగిరి, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ దేవాలయ, విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం

*చింతపల్లి ప్రభాతవార్త:*

చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో మండల జడ్పీటీసీ, శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ కంకణాల ప్రవీణ్ వెంకట్‌రెడ్డి, దంపతులు నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ దేవాలయంలో ముత్యాలమ్మ విగ్రహ పుణ్యప్రతిష్ట సందర్భంగా గణపతి పూజ, ప్రతిష్ట యజ్ఞ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. .సోమవారం జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని కోరారు. దైవచింతలతో మానసిక ప్రశాంత లబిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి యంపిపి ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి, స్థానిక ఉప సర్పంచ్ నక్కనమోని ప్రేమలత పరమేష్, బిఆర్ఎస్ నాయకులు చింతకుంట్ల విజయ్, పూల యాదయ్య, దెంది వెంకట్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

*కట్టంగూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త*



స్థానిక లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం వద్ద దేవీ నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి దుర్గాదేవి అలంకరణ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారికి వివిధ అలంకరణలు తోపాటు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు రుద్రాభట్ల జితేంద్రశర్మ, కోమటి భాస్కర్, పారిజాత దంపతులు రెడ్డిపల్లి సైదులు, సైదమ్మ దంపతులు, గుండు స్వరూప, కొంపల్లి మంగమ్మ, కాపుగంటి గోపి శ్రీరామ్ సతీష్ తదితరులు ఉన్నారు.

**మునుకుంట్ల వివేకానంద యూత్ ఆధ్వర్యంలో...**మండలంలోని మునుకుంట్లలోని వివేకానంద యూత్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీదుర్గా దేవి నవాత్రులు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఆవానగంటి సాయి సుకన్య దంపతులు పాల్గొన్నారు.

# వీరేశానికి కాంగ్రెస్ టికెట్ ప్రకటనతో సంబరాలు

*కట్టంగూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన మొదటి విడుతలో భాగంగా నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా వేముల వీరేశంను ప్రకటించడంతో కట్టంగూర్‌లో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో నకిరేకల్‌లో కా ంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా వేముల వీరేశం గెలుపు ఖాయ మన్నారు. తెలంగాణలో ఏర్పాటుచేసేది కాంగ్రెస్ ప్రభుత్వ మేనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఐతగోని నర్సింహగౌడ్, నాయకులు గద్దపాటి దానయ్య, రెడ్డిపల్లి వీరస్వామి, సోమగాని రామకృష్ణ గౌడ్, గుండు శేఖర్, వార్డు సభ్యులు కాపుగంటి గోపి, నమ్ముల యాదయ్య, ఊట్కూరి శ్రీను, పొడిచేటి శ్రీకాంత్, నాయకులు కానుగు శ్రీను, మన్నెం మణిదీప్, పొడిచేటి లింగరాజు, కాపుగంటి నరేష్, మద్దెల గణేష్, గుండు వెంకన్న, యర్కల నరేష్, మునుగోటి వెంకన్న, పిల్లి రవి, ఇంద్రకంటి గణేష్. మేడి విజయ్, మాతంగి ప్రశాంత్, సంజయ్, పెద్ది మహేష్. ఊట్కూరి నగేష్. చిక్కుల్ల లింగయ్య, సతీష్. సింహాద్రి, మేడి శంకర్ పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికులకు దసరా కానుకలు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త*

మండలంలోని చెర్వుగట్టు గ్రామ పంచాయితీ కార్మికులకు దసరా కానుకగా గ్రామ సర్పంచ్ మల్గ బాలకృష్ణ ఆదివారం బట్టలు, నూనె సబ్బులు వంటి నిత్యావర సరుకులను అందజేసి అందరికీ నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులను చేస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పడిన వారికి కానుకలు అందజేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

## భీమవరం గ్రామంలోని గౌడ సంఘానికి సంబంధించిన 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

కేతేపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:





కేతేపల్లి మండలం భీమవరం గ్రామంలోని గౌడ సంఘానికి సంబంధించిన 50 కుటుంబాలు నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారిలో గౌడ సంఘం అధ్యక్షులు నకిరేకంటి సైదులుగౌడ్, గౌడ సంఘం సభ్యులు మాదాసు అంజయ్య, మాదాసు వెంకన్న, నకిరేకంటిపెద్ద జానయ్య, బెంజారపు శ్రీను, మాదాసు రవి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి జానయ్య, మాదాసు శంకర్, నకిరేకంటి పెద్ద సైదులు, పంతంగి నాగరాజు, మాదాసు వెంకటేష్, పోలగాని నాగరాజు, పోలగాని శంకర్, నకిరేకంటి చిన్న లింగయ్య, రావుల సతీష్, ఇంకా ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం ్రు మాజీ సర్పంచ్ బదుగుల నరేందర్ యాదవ్, కేతేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మాజి ఎంపిపి గుత్తా మాధవరెడ్డి, బొజ్జ సుందర్,బెంజారపు చంద్రశేఖర్ గౌడ్, కోట శ్రీనివాస్ మరియు నోముల రామకృష్ణ, గొల్ల అనిల్, సోమగాని అశోక్, గడ్డం బచ్చయ్య, గూడపురి జాని, ఉత్తెర్ల బాబు, నూకల కోటేష్,దాసరి సైదులు మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




## కోలాటం బృందం మహిళలకు చీరల పంపిణీ

చిట్యాలరూరల్,అక్టోబర్ 15, ప్రభాతవార్త



దేవి శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన 25మంది కోలాటం బృందసభ్యులకు ఆగ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అంతటి పారిజాతనర్సింహ గౌడ్ తన సొంత డబ్బులతో కొనుగోలు చేసిన చీరలను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, పీఏసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, దేవాలయ మాజీ చైర్మన్ కొంపెల్లి వెంకట్రెడ్డి, గ్రామశాఖ మాజీ అధ్యక్షులు చీమల వీరేశం, వార్డు సభ్యులు అంతటి శోభావెంకటేష్,కార్యదర్శి చిరగోని శ్రీశైలం,తాటికొండ సత్య నారాయణ, నాతి స్వామి,కాటం సత్తయ్య,అంశల శ్రవణ్కుమార్,గోలి మహేష్, గోలి నరేష్, గోలి అరవింద్, బైకానీ స్వామి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్

నార్కట్పల్లి, అక్టోబర్ 15 ప్రబాతవార్త



2023 సాధరణ ఎన్నికల్లో నకిరేకల్ శాసన సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్తిగా నియమితులైన మాజి శాసన సభ్యులు వేముల వీరేశం నేతృత్వంలో కాంప్రగెస్ పార్టీలో చేరికల జోష్ కొనసాగుతుంది.ఆదివారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆయన సమక్షంలో కాంగ్రెస్ కండువాలను కప్పుకున్నారు.హస్తం మన నేస్తం అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఆయనకు కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ఆయన అభిమానులు కాంగ్రెస్లో చేరడంతో అందరిలో జోష్ పెరిగింది.నార్కట్పల్లి పట్టణానికి చెందిన సీనియర్ టిఆర్ఎస్ నాయకులు చెర్వుగట్టు దేవాలయ మాజి డైరెక్టర్లు రాధారపు భిక్షపతి, విజయలక్ష్మి, దోసపాటి ప్రసాద్, ప్రజ్ఞాపురం రాములు, రాచకొండ నర్సింహ్మా చారిలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఆయన సమక్షంలో కాంగ్రెస్లో చేరగా ఆయన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా వివిధ గ్రామాలలో ఆయన విరివిఅ పర్యటించగా పలు గ్రామాలకు చెందిన వారు ఆయన సమక్షంలో పార్టీలో చేరారు.చిప్పలపల్లి, మాధవ యడవెల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు సుమారు 150 మందికి ఆయన కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామని ఆయనకు హామీ ఇచ్చారు.

## స్వర్ణకవచలంకృత దేవిగా అమ్మవారు

చిట్యాలరూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వెలిమినేడు గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రతిష్టించిన దుర్గాదేవి అమ్మవారు స్వర్ణ కవచలంకృత దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. విగ్రహ దాత అంతటి పారిజాత నర్సింహాగౌడ్ పారిజాత, అంతటి రవితేజ జ్ఞనిత,శివకృష్ణ సునయన దంపతులు అమ్మవారికి నిర్వహించిన తొలిపూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు.అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ది రాఘవరెడ్డి,అంశల అనిల్కుమార్, అంశల విష్ణు, గోలి నరేష్, సాయి, శ్రవణ్ కుమార్, అరవింద్, భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలను పూర్తి చేస్తున్న

### బిఆర్ఎస్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి


నార్కట్పల్లి, అక్టోబర్ 15 ప్రబాతవార్త



ఏళ్ళుగా ఉన్న ప్రజల ఆకాంక్షలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా చేస్తున్న ముఖ్యమంత్రి నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, నార్కట్పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డిలు కోరారు.ఆదివారం మండలంలోని అమ్మనబోలు గ్రామంలో గ్రామ సర్పంచ్ బద్దం వరలక్ష్మి రాంరెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి సమావేశంలో ఇరువురు నాయకులు పాల్గొని మాట్లాడారు.గత 35 ఏళ్ళుగా ఉన్న అమ్మనబోలు మరియు పరిసర ప్రజల చిరకాల వాంఛ అయిన అమ్మనబోలు మండల ఏర్పాటును ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేకంగ ఆచొరవ తీసుకుని ముఖ్యమంత్రిని ఒప్పించి సాధించారని గుర్తు చేశారు.బిఆర్ఎస్ పార్టీని, పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.మండలం ఏర్పాటు విషయంలో ఇతర పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను పార్టీ నాయకులు కార్యకర్తలు తిప్పి కొట్టాలని ,పార్టీ గెలుపుకోసం , ఎమ్మెల్యేగా చిరుమర్తి లింగయ్య గెలుపుకోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు.

## ప్రారంభమైన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

చిట్యాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త:



పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో ఆది వారం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంబ మైయ్యాయి మొదటి రోజు అమ్మవారు శ్రీ బాలత్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ పూజారి దౌలతా బాద్ వాసుదేవ శర్మ ఆచార్యత్వంలో గణపతి పూజ, కలశస్థాపన నిర్వహించారు. భక్తులకు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారిని దర్శించు కున్నారు. చైర్మన్ శీలా సత్యనారాయణ డైరక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ద విమల కృష్ణమూర్తి సాయిరెడ్డి, ప్రతాపరెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి,మేనేజర్ అంబటి నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రారంభమయిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

నార్కట్పల్లి, అక్టోబర్ 15 ప్రబాతవార్త



నవదుర్గలను కొలిచే నవరాత్రి ఉత్సవాలు మండలమంతటా ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం అమ్మవారిని బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించారు.మండల కేంద్రం లోని కనదుర్గకాలనీలో నెలకొన్న అమ్మవారి మండపంలో అమ్మవారి ప్రతిష్ఠాపన మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వాసవీ భవన్లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి శరన్ననవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి పూజలలో పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరిన క్రైస్తవులు


నార్కట్పల్లి, అక్టోబర్ 15 ప్రబాతవార్త

నార్కట్పల్లి చర్చికి సంబంధించిన సమస్యలను స్థానిక శాసన సభ్యులు చిరుమర్తికి విన్నవించి వాటిని పరిష్కరించాలని నార్కట్పల్లి పట్టణానికి చెందిన క్రైస్తవులు కోరారు.ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని తమ సమస్యలను తెలియజేశారు.ఎన్నికలు పూర్తవగానే సమస్యలను పరిష్కరిస్తానని ఆయన వారికి హామీ ఇచి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పూర్తి మెజార్టీతో గెలవాలని ప్రత్యేక ప్రార్థనలు చేయాలని ఆయన వారిని కోరారు.



# తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలి

## మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాలరూరల్, అక్టోబరు 15, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటువేసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం పేర్కొన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ఆదివారం గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలని అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ అభ్యర్థిగా తొలిజాబితాలో తనపేరు ఖరారు చేసినందుకు జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆది నుంచి కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని ఉన్న నాయకులు, కార్యకర్తలను కాపాడుకుంటానన్నారు. పార్టీలో కొత్త,పాత తేడా లేకుండా అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అనంతరం గ్రామానికి చెందిన దేవాలయ మాజీ చైర్మన్లు బత్తుల సత్తయ్యగౌడ్, గోపగోని నర్సింహా, నాయకులు చెరుకు స్వామి,బుస్సు శ్రీనివాస్,నమ్ముల కిష్టయ్య, రెడపాక రాములు, మారగోని మారయ్య,అసద్‌అలీ,చంద్రశేఖర్, అంజయ్య, శివశంకర్ లతో పాటు పలువురు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌పార్టీలో చేరారు.పార్టీలోచేరిన వారికి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీలో చేరి తొలిసారిగా గ్రామానికి వచ్చిన ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.తొలిజాబితాలో తన పేరు ఖరారైన నేపథ్యంలో ఆ గ్రామంలోని శ్రీలక్ష్మీదేవమ్మ మారెమ్మ అమ్మవార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గ్రామ మాజీ సర్పంచి ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి,మాజీ ఎంపీటీసీ బండగిరి అంజయ్య నివాసాలకు వేర్వేరుగా వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, ఎంపీటీసీ దుబ్బ పద్మ కుమారస్వామి, మాజీ ఎంపీటీసీలు బండ కిష్టయ్య, బండ గిరిజ అంజయ్య, వార్డు సభ్యురాలు బుస్సు పార్వతమ్మ, అంబాల ప్రవీణ్, పంతంగి రంగారావు,బండ అంజయ్య, వరకాంతం అంజిరెడ్డి, శివశెట్టి గౌరయ్య, బొమ్మిడి సంజీవరెడ్డి,బత్తుల మల్లేశంగౌడ్,ఆవుల యాదయ్య,కాటం వెంకటేశం, దోర్నాల రామచంద్రం, జడల చిన్నమల్లయ్య, బుస్సు మధుసూదన్, చెరుకు రామలింగం, కాసర్ల నర్సింహా, బండ లింగస్వామి, మారగోని అంజయ్య, ఏసిరెడ్డి వెంకట్‌రెడ్డి,జబ్బార్, నక్కెర్తి శ్రీనివాస్,నమ్ముల కిరణ్, బండ భిక్షం, నీలకంఠం లింగస్వామి, గోపగోని లింగస్వామి, చెరుకుపల్లి బాబు, కాసర్ల రాజు, మిద్దెల మధు, వెంకటేష్, మహేష్, రామకృష్ణ, దిలీప్, శివ పాల్గొన్నారు.



# ఆడవాళ్లు మీకు జోహార్లు షో చిత్రీకరణ



**చిట్యాలరూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఆడవాళ్లు మీకు జోహార్లు ఈటీవీవిన్ షో కార్యక్రమాన్ని ఆదివారం చిత్రీకరించారు. ఆగ్రామానికి చెందిన బొడిగె స్వప్నశేఖర్‌గౌడ్, ఇందిర బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో జ్ఞాపిక ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై రాజు నిర్వహణలో,ఫణి దర్శకత్వంలో, యాంకర్ రవి రూపొందించిన ఆడవాళ్లు మీకు జోహార్లు షోకు సంబంధించిన నాలుగు ఎపిసోడ్‌లను జెఎస్ కే ఫంక్షన్‌హాలులో చిత్రీకరించారు.మహిళలు, యువతులు అధికసంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.యాంకర్ రవి ఇద్దరు మహిళల సమూహాల మధ్య కొన్ని వినోదభరితమైన ఆటలు నిర్వహించాడు. అలాగే వివిధ విభాగాలలో వారిని నిమగ్నం చేస్తూ వివిధరకాలుగా నవ్వించాడు. ఈ చిత్రీకరణలో డైరెక్షన్ టీం శరత్, మనోహర్, ఆర్ట్ డైరెక్టర్ శ్రవణ్,ఆర్ట్ అసిస్టెంట్ భాష, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రాఫర్ బాబు,మహిళలు, యువతులు భాగస్వాములయ్యారు.

# సంక్షేమ కార్యక్రమాలే బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయి : ఎమ్మెల్యే చిరుమర్తి



**కురుమర్తిలో బీరెల్లి ఆధ్వర్యంలో 50కుటుంబాల చేరిక**

**కట్టంగూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** తెలంగాణలో సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను అఖండ మెజార్టీతో గెలిపిస్తాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కురుమర్తి గ్రామానికి చెందిన దాదాపు 50 కుటుంబాలు కురుమర్తి ఎంపిటిసి బీరెల్లి రాజ్యలక్ష్మిప్రసాద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే చిరుమర్తి పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులపై పెద్దఎత్తున బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం అనేది పగటికలేనన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు బీరెల్లి ప్రసాద్, నర్సింగ్ లింగయ్య, ఇంద్రకంటి సైదులు, లవకుమార్, అంజయ్య, కర్ణయ్య, సంతోష్, రాములు, నర్సింహ,యల్లయ్య, ఇంద్రకంటి మల్లయ్య, జానపాటి యాదయ్య, శంకర్, శిరికొండ లింగయ్య, కొంపెల్లి రామకృష్ణ, రాములు, మైలా వీరయ్య, బండగొర్ల మరయ్య, లొడంగి రాజు, బజ్జూరి కార్తీక్, వాడపల్లి రమేష్, శిరకొండ లింగయ్య, మాదగోని నాగరాజు, చల్లా సతీష్‌లు పార్టీలో చేరినవారిలో ఉన్నారు.

# బిఫారం అందుకున్న పైళ్ల శేఖర్ రెడ్డి

## -ఆనందోత్సాహాలలో పార్టీ శ్రేణులు

## -కేసిఆర్ సభ విజయవంతానికి ఏర్పాట్లు



**భువనగిరి ప్రభాతవార్త:** ఎన్నికల సమరం నేపథ్యంలో భువనగిరి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బీఫారాన్ని ఈ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. పైళ్ల శేఖర్ రెడ్డి ముచ్చటగా మూడవసారి టిఆర్ఎస్ బీఫారాన్ని కెసిఆర్ చేతుల మీదుగా ఆదివారం ప్రగతి భవనంలో అందుకున్నారు. 2014, 2018 పోటీచేసి ప్రత్యేర్థి కాంగ్రెస్ అభ్యర్థిపై ఘనవిజయం సాధించారు. అదేవిధంగా మూడోసారి విజయం సాధించడానికి 2023 సంవత్సరంలో టిఆర్ఎస్ అభ్యర్థిగా బీఫారాన్ని అందుకున్నారు. దీపారాన్ని అందుకున్న విషయం తెలిసినా పార్టీ శ్రేణులు నాయకులు భువనగరి పట్టణంలో మండలాల్లో టపాకాయ పేల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. సోమవారం కెసిఆర్ జనగాంలో జరిగే బహిరంగ సభలో పాల్గొని సాయంత్రం నాలుగు గంటలకు భువనగిరిలో జరిగే ఎన్నికల బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బహిరంగ సభ ఏర్పాట్లు పూర్తయ్యాయి సభకు నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష మందిని తరలించే ప్రయత్నంలో పార్టీ శ్రేణులు ఉన్నారు. మొదటి దఫలోనే కేసీఆర్ చేతుల మీదుగా వైర్ల శేఖర్ రెడ్డి బిఫారం అందుకోవడంతో పార్టీ శ్రేణుల్లో కొత్త జోస్ ఏర్పడింది ఊపులో ఉన్న పార్టీ క్యాడర్ కేసీఆర్ బహిరంగ సభ విజయవంతంకి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# మోటకొండూర్ మండలం నుండి బీఆర్ఎస్‌లో భారీ చేరికలు



**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి**

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం మోటకొండూర్ మండలంకు చెందిన కాంగ్రెస్, సీపీయం, బీజేపీ పార్టీల నుండి సుమారు 100మంది బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన సీపీయం సీనియర్ నాయకులు బోనగిరి రాజు, కొల్లూరు నాగరాజు, బీఎస్పీ సీనియర్ నాయకులు కొల్లూరి శ్రీహరి, బిజేపీ సీనియర్ నాయకులు కొల్లూరి ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొల్లూరి రామనర్సయ్య మాట్లాడుతూ .. పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఆదివారం విడుదల చేసిన మెనిఫెస్టో చూసి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పైళ్ళ పాండురంగారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్ కొల్లూరి గణేష్, సీనియర్ గాజుల మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కొల్లూరి శ్రీను, సీనియర్ నాయకలు బరిగెల వెంకటేష్, కొల్లూరి మహేందర్, కొల్లూరి శ్రీకాంత్, కొల్లూరి నర్సింహా, కర్ణాకర్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# నేను నాయకుడిగా కాదు ప్రజా సేవకుడిగా పనిచేస్తా: బీర్ల ఐలయ్య

### యాదగిరిగుట్టలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త :** ఆలేరు నియోజకవర్గ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ఎఐసీసీ, పిసిసి ప్రకటించడంతో యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున సంబురాలు నిర్వహించారు. ఉదయం తన స్వంత గ్రామమైన సైదాపూర్ గ్రామంలో గ్రామ ప్రజల ఆశీర్వాదం తీసుకున్నారు. ఆఆ తర్వాత పారుపల్లి గ్రామంలో, తూర్పుగూడెం గ్రామంలో, ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలిశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు బీర్ల ఐలయ్యకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. యాదగిరిగుట్టకు చేరుకున్న బీర్ల ఐలయ్యకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి బాణాసంచా కాల్చి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యాదగిరిగుట్ట పార్టీ కార్యాలయంలో సుమారు 700 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన గ్రామాల్లో తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్, ధర్మారం వెంకటాపురం, బొమ్మలరామారం మండలం, సోలిపేట, ప్యారారం, గుండాల మండలం మరిపడిగే, మోటకొండూరు మండలం నాంచారి పేట గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. అసెంబ్లీ టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు నియోజకవర్గ అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసారి ఆశీర్వదించి ఆలేరు ఎమ్మెల్యేగా గెలిపించాలని నియోజకవర్గ ప్రజలని కోరారు.



# బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు



**చిట్యాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** చిట్యాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ గోధుమగడ్డ పద్మజలేందర్‌రెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ జమాండ్ల జయమ్మ శ్రీనివాస్‌రెడ్డి, చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాటి రమేష్ రెడ్డిలకు మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందాటి సత్తిరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు చెరుకు సాయిరాం, గౌడ్ సంఘం పట్టణ అధ్యక్షులు పబ్బు జగదీష్‌గౌడ్, మండలనాయకులు రావుల మల్లేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లేష్, ఉరుమడ్ల గ్రామశాఖ అధ్యక్షులు జంపాల నరేష్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు చెరుకు బాలకృష్ణ, రావుల రాంరెడ్డి, జమాండ్ల లింగారెడ్డి, రావుల సత్యనారాయణ, సామ విజయ భాస్కర్‌రెడ్డి, జమాండ్ల చంద్రశేకర్, జమాండ్ల వెంకట్‌రెడ్డి, రావుల జాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు టికెట్ బిఆర్ఎస్ నుండి ముదిరాజ్‌లకే ఇవ్వాలి





### రాష్ట్ర నాయకులు నారబోయిన రవిముదిరాజ్

**చండూరు, 15అక్టోబర్, ప్రభాతవార్త :** త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు బిఆర్ఎస్ అసెంబ్లీ టికెట్ ముదిరాజ్‌లకు కేటాయించాలని రాష్ట్ర నాయకులు నారబోయిన రవిముదిరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం చండూరు మున్సిపల్ పరిధిలోని బిఆర్‌సి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభలో ఆయన మాట్లాడారు. నియోజవర్గంలో బిసి జనాభా అధికంగా ఉందని ,33.500 ఓట్లు ఉన్నాయని గుర్తు చేస్తూ మునుగోడు టికెట్ ముదిరాజ్‌లకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేలు, మంత్రులు మద్దతు ఉన్నప్పటికీ అతికష్టంమీద గెలిచిన వ్యక్తికి మళ్లి టికెట్ ఇచ్చారని, సర్వేలో అభ్యర్థి ఓడిపోతాడని స్పష్టం అవుతుందని , పార్టీ పెద్దలు పునరాలోచించి తనకు టికెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న పార్టీలు ముదిరాజ్‌లను గుర్తించకపోవడం పట్ల ఆవేధన వ్యక్తంచేశారు. టికెట్ ఇవ్వని పార్టీలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కావలి రవికుమార్ ముదిరాజ్ అలియాస్ బిత్తిరి సత్తి మాట్లాడుతూ ముదిరాజ్‌ల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడే అవకాశం లేకుండా చేస్తున్నారని ,ముదిరాజ్‌లు తమ హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు కావలి ఆంజనేయులు, మునుగోడు జెడ్పీటిసి నారబోయిన స్వరూరాణి రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈటెల వెంకటేశ్వర్లు, మాజి జిల్లా అధ్యక్షులు కేశవన శంకర్ ముదిరాజ్, జిల్లా నాయకులు వెలుగు వెంకటేశ్వర్లు, కస్తాల మాజి సర్పంచ్ బొమ్మరబోయిన ప్రేమలత సైదులు, పొనుగోడు సర్పంచ్ మెరుగు శివయ్య, ఎంపిటిసిలు వెంకన్న, గండూరి జనార్ధన్, కావలి యాదగిరి, ఉడతలపల్లి సర్పంచ్ కొరిమి అలివేలు ఓంకారం, మేకల యాదయ్య, డాక్టర్ నాగభూషణం, నక్కపోతు సురేష్, గండూరి నగేష్, లోకపోయిన రమణ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ధ్వంసమైన శిలాఫలకం



**మునుగోడు ఆక్టోబర్ 15 ప్రభాతవార్త**

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల సగం పనులకే శిలాఫలకం ధ్వంసమైన ఘటన మండలకేంద్రంలో చోటు చేసుకుంది. మునుగోడు- నల్లగొండ ప్రధాన రహదారి గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరద తాకిడికి తట్టుకోలేక బ్రిడ్జి నుండి అర కిలోమీటర్ దూరం వరకు రోడ్డు గుంతలుగా మారి వాహనదారులు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులకు గురయ్యారు. ప్రజా ప్రతినిదుల ఆదేశాల మేరకు ఆర్అండ్ బి అధికారులు రహదారిపై సిసి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయగా ఫ్లడ్ డ్యామేజీ కింద రూ.150.70 లక్షల నిధులు మంజూరు చేసింది. గత 5నెలల క్రితం మునుగోడు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి శంకుస్థాపన చేయగా పనులు ప్రారంభించారు. ప్రస్తుతం పనులు పూర్తి కాకముందే శంకుస్థాపన చేసిన కాంట్రాక్టర్ల నిర్ల క్ష్యంతో ముక్కలుగా ధ్వంసం అయిన శిలాఫలకాన్ని రోడ్డు పక్కన చెట్లలో పడవేయడం చూస్తుంటే ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది. శిలాఫలకం మీదనే ఇంతటి నిర్లక్ష్యం వహిస్తే పనుల నాణ్యతలో ఇంకెంత నిర్లక్ష్యం ఉంటుందో గ్రహించాలి. ఉన్నతాధికారులు పర్యవేక్షించి శిలాఫలకం ధ్వంసానికి కారణం కాంట్రాక్టర్, ఆర్ అండ్‌బి మండల అధికారులపై చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అవినీతికి పాల్పడిన ప్రిన్సిపల్ సస్పెండ్

### -జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్



**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త :** గురుకులంలో సీటు ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసిన మిర్యాలగూడ గిరిజన బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శారదను సస్పెండ్ చేయడం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం పోరాట ఫలితమేనని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. అదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ అడవిదేవులపల్లి మండలం మొక్కచర్ల గ్రామానికి చెందిన గిరిజనుడు కరెంటోత్ స్వామి తన కుమార్తె అక్షరను తుంగతుర్తి పాఠశాల నుండి మిర్యాలగూడ పాఠశాలకు బదిలీపై సీటు ఇవ్వాలంటూ కోరగా, సదరు ప్రిన్సిపల్ శారద, మరో కాంట్రాక్ట్ టీచర్‌ను మధ్యవర్తిగా ఉంచి రూ.33వేలు లంచంగా ఇవ్వాలంటూ డిమాండ్ చేయడంతో ఈ విషయాన్ని బాధితులతో కలిసి తమ సంఘం గురుకుల ప్రిన్సిపల్ సెక్రటరీకి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన సెక్రటరీ గురుకులంలో విచారణ చేపట్టి బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకున్నందుకు అయనకు కృతజ్ఞతలు తెలిపారు. అవినీతి అధికారులపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని శంకర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అద్యక్ష, కార్యదర్శులు జగన్, కుర్రా సైదానాయక్, వీరన్ననాయక్, శివసాయి తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల్లో మద్యం స్వాధీనం

**మునుగోడు ఆక్టోబర్ 15 ప్రభాతవార్త**



బెల్ట్ షాపులో పోలీసులు మద్యాన్ని స్వాధీనం చేసుకొని నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. మునుగోడు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు ఆదివారం మండలంలోని ఊకోండి, పులిపల్పుల, ఇతర గ్రామాలలో కిరాణషాపుల్లో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో 148 లీటర్ల సుమారు రూ.73,222ల విలువ చేసే మద్యాన్ని స్వాధీనం చేసుకొని బెల్ట్‌షాప్ నిర్వాహకులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నాయకుడిగా కాదు సేవకుడిగా వస్తా దీవించండి

**ఆలేరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**



నాయకుడిగా కాదు సేవకుడిగా వస్తా దీవించండి ఆలేరు కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అబ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ, పట్టణ అద్యక్షులు ఎంఎ ఏజాజ్, మండల అద్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గృహలక్ష్మీ పథకం కింద వచ్చేవి మహిళలకు ఒకరకమైన వరాలు అని, అందులో గ్యాస్ కేవలం 500 రూపాయలకే ప్రతి నెల కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని, అలాగే రాష్ట్రంలోని మహిళలందరికీ ఆర్టీసీ బస్సు ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం కల్పి స్తు ందని ఆయన తెలిపారు. రై తుబంధు ప్రస్తుతం 10 వేల రూపాయల నుంచి 15300 రూపాయలకు పెంచాలని చినట్లు ఆ యన తె లి పారు. అ లాగే ప్రతి విద్యార్థి పది లక్షల రూ పాయల ఎ డ్యు కేషన్ లోన్ సౌ క ర్యం కల్పిస్తుందని, ఆ రోగ్య శ్రీ పథకం కూడా పది లక్షల రూ పా యలకు పెంచామని తెలిపారు. రే పు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసి నిరుద్యోగుల కల సాకారం చేయడానికి కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గందమాల అశోక్, సింగల్ డైరెక్టర్ సాగర్‌రెడ్డి, మల్లెల శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, జహంగీర్, పర్రె రమేస్, కర్రే అజయ్, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పథకాలలో కేంద్రం వాటా ఉంటుంది

**త్రిపురారం,15అక్టోబర్,ప్రభాతవార్త:**

బిజెపి ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆదివారం అప్పలమ్మగూడెం , లోక్యతండా, రూప్లా తండా గ్రామాలలో బిజెపి పార్టీ కాంటెస్ట్ ఎమ్మెల్యే పానుగోతు రవికుమార్ నాయక్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు డప్పు వాయిద్యాలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం రవికుమార్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రం అమలు చేసే ప్రతి సంక్షేమ అభివృద్ధి పథకాలలో కేంద్రం నిధులు ఉన్నాయని వాటిపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించి వారిని చైతన్య పరచాలని అన్నారు. ఈ సందర్భంగా పథకాల అమలుపై మహిళలతో సమావేశం నిర్వహించి చట్టసభల్లో 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం,5జి సేవలు,బేటిబచావో,బేటి పడావో ,370ఆర్టికల్ రద్దు,త్రిబుల్ తలాక్,



పెద్దనోట్ల రద్దు, ఉచిత కరోనా వ్యాక్సిన్ పంపిణీ, ఆదివాసి గిరిజన మహిళను రాష్ట్రపతిని చేయడం బిజెపి సాధించిన విజయాలన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్చార్జ్ నేనావత్ వెంకటెే ,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేదరి సైదులు,గోవింద్ నాయక్, వరణ్,కోటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బోల్తా..తృటిలో తప్పిన పెను ప్రమాదం

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 15 ప్రభాతవార్త**




అతివేగంతో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదపు తప్పి పల్టీ కొట్టిన సంఘటన అదివారం తెల్లవారుజామున మిర్యాలగూడ శివారులో జరిగింది. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం..కృష్ణ ట్రావెల్స్‌కు చెందిన బస్సు హైద్రాబాద్ లింగంపల్లి నుండి ఒంగోలుకు 50మంది ప్రయాణికులతో వెళ్తుంది. మిర్యాలగూడ మండలం గూడూరు శివారులోని శ్రీకర్ రైస్‌మిల్లు వద్ద అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలవగా వేరే వాహనాల్లో వారి సొంత ప్రాంతాలకు తరలించారు.

## మద్యం పట్టివేత

**చండూరు,15అక్టోబర్,ప్రభాతవార్త:**

ఎన్నికల కోడ్ నిబంధనల మేరకు పోలీసులు మండలంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం చండూరు మండలంలో నిర్వహించిన తనిఖీలో మండలంలోని ఉడుతలపల్లి గ్రామంలో ఎలక్షన్‌కోడ్‌ను ఉల్లఘించి బెల్టు షాపు నిర్వహిస్తున్న దొందరగోని శోభ ఇంటిలో 9.310 లీటర్ల మద్యం బాటిల్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. అదేవిదంగా లక్కినేని గూడెం గ్రామంలో కారింగు పరమేష్ అక్రమంగా నిబంధనలకు విరుద్దంగా బెల్టుషాపు నిర్వహిస్తుండగా 15.140లీటర్ల మద్యం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఉప్పు సురేష్ తెలిపారు.

## రూ.3 కోట్ల 5లక్షల నగదు, ఒక కారు స్వాధీనం

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో అదివారం పోలీసులు జరిపిన విస్తృత సోదాల్లో రూ.3కోట్ల 05లక్షల నగదు, రూ.18లక్షల విలువ చేసే ఒక కియా కారు స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ డిఎస్‌పి కె.వెంకటగిరి తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా వాడపల్లి అంతరాష్ట్ర సరిహద్దు వద్ద కారులో రూ.3.04కోట్ల అక్రమ నగదు దొరికిందన్నారు. అదే విధంగా పెద్దవూర పోలీసులకు లక్ష నగదు పట్టుబడినట్లు తెలిపారు. మొత్తం రూ.3కోట్ల 5లక్షల నగదు, రూ.18లక్షలు విలువ చేసే కియా కారును సీజ్ చేసినట్లు డిఎస్‌పి తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమ నగదు, మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి హెచ్చరించారు.

## బిఅర్ఎస్ నాయకుల హర్షం

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఅర్ అదివారం భారత రాష్ట్ర సమితి ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రకటించడం పట్ల మిర్యాలగూడ పట్టణ బిఅర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పిలుపు మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్, బిఅర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరునగరు భార్గవ్ అధ్వర్యంలో అర్టీసి బస్టాండ్ ఎదుట భాణాసంచా పేల్చి మిఠాయిలు పంపిచారు. అనంతరం ఎమ్మెల్యే తనయుడు నల్లమోతు చైతన్యకు భార్గవ్ స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ను), నాయకులు శ్రీనివాస్‌గౌడ్, టిఅర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు ఎండి షోయబ్ తదితరులు పాల్గొన్నారు.




## కేసీఆర్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

**ఆలేరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల లబ్దిదారులకు పంపిణీ చేసిన డబుల్‌బెడ్ రూమ్ కేసీఆర్ కాలనీ ఆలేరు మండల కేంద్రం కొలనుపాక గ్రామంలో అభివృద్ధిలో భాగంగా కమిటీ నూతన అధ్యక్షులుగా చీరబోయిన వెంకటేష్, గౌరవ అద్యక్షులు చీరబోయిన మల్లేష్, ఉపాధ్యక్షులు కోటగిరి కృష్ణ, ఎండీ అక్బర్, ప్రధాన కార్యదర్శి బాశెట్టి రాజు, సహాయ కార్యదర్శి కత్రియ అదేశ్ కోశాదికారి నీడికింద భూపతి, కార్యవర్గ సభ్యులు జంగా స్వామి, పుట్ట నర్సింహులు, మామిడ్ల కరుణాకర్, గడ్డం నవీన్, బాబు, చేరాల బాబు, చాడ నాగరాజు, తక్కెళ్ల ఎల్లయ్య, దూడల కృష్ణ ఆదివారం రోజున తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం బీఆర్ఎస్ కేవి మండల మామిడాల భాను చందర్ నూతన కమిటీ ఘనంగా సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైరి కాలెందర్, పుష్పాల మల్లయ్య, పోతు ప్రవీణ్, శ్రీకాంత్, బల్లెపు శ్రీకాంత్, ఎర్ర సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు బియ్యం పంపిణి

**త్రిపురారం,15అక్టోబర్,ప్రభాతవార్త:**

మండలంలోని దుగ్గేపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త మేకల వెంకట్ ఆదివారం గ్రామ పంచాయతీ కార్మికులతో పాటు నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి మాజి సర్పంచ్ మేకల శ్యాంసుందర్ స్ఫూర్తితో గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు ,అందులో భాగంగా పది క్వింటాళ్ల సన్నబియ్యం ఇంటింటికి తిరిగి పంపిణి చేసినట్లు తెలిపారు.గ్రామానికి చెందిన అన్ని వర్గాల ప్రజలు ఆపదలో ఉంటే 6305692920కు ఫోన్ చేస్తే తమవంతు సహాయం అందిస్తానన్నారు.



## ఘనంగా దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు

**త్రిపురారం,15అక్టోబర్,ప్రభాతవార్త:**



దసరా పండుగను పురస్కరించుకుని నిర్వహించే శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి విగ్రహానికి అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు జీడికుంట సురేంద్రరాజు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిదంగా పెద్దదేవులపల్లి గ్రామంలో నిర్వహించిన శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి విగ్రహాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాము, వెంకన్న, ఐఎన్‌టియుసి నాయకులు సోమయ్య, గుండెబోయిన కోటేష్ యాదవ్ గ్రామాలలో ఏర్పాటు చేసిన అమ్మవారికి భక్తులు పూజలు నిర్వహించారు.

# బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదలపై నాయకుల హర్షం

**పెన్‌పహాడ్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ మరో రెండు నెలల్లో జరగనున్న ఎన్నికలకు సంబంధించి మూడోసారి అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే పథకాల మెనిఫెస్టోను ఆదివారం హుస్నాబాద్ ఆశీర్వాద సభలో ప్రకటించడంతో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బారీ ఎత్తున బాణా సంచాను కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర విద్య మండలి సభ్యులు ఒంటెద్దు నరసింహారెడ్డి, ఎంపీపీ నెమ్మాది బిక్షం, మండల పార్టీ అద్యక్షులు దొంగరి యుగేందర్ మాట్లాడుతూ ప్రజా నాయకుడు మన రాష్ట్ర సాదన కోసం పోరాడి సాధించి గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ప్రజా మన్ననలు పొందిన కేసీఆర్ మూడోసారి గెలుపొంది యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. ఉమ్మడి జిల్లా అబివృద్ధి ప్రధాత రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డిని మండలంలో అధిక మెజార్టీ సాధించి మూడోసారి గెలిపించి కేసీఆర్‌కి బహుమతిగా అందించాలని



మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మామిడి అంజయ్య, తూముల ఇంద్రసేనారావు, నాతాల జానకిరాంరెడ్డి, అనిరెడ్డి వెంకట్‌రెడ్డి, మురళీదర్‌రెడ్డి, గార్లపాటి స్వర్ణ, కొండమీది గోవిందరావు, మిరియాల వెంకటేశ్వర్లు, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చెన్ను శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రోత్సవాలు

**పెన్‌పహాడ్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామల్లో దేవి శరన్నవరాత్రోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండల పరిధిలోని లింగాల గ్రామంలో కనకదుర్గ ఆలయంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారు రజిత కవచలంకృత దేవిక దర్శనం ఇచ్చినట్లు స్థానిక పురుహితులు, వేద పండితులు ఇటువంటి సత్యనారయణ శర్మ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొదటి రోజు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారని చందాలు అందించిన ప్రతి భక్తుల పేరిట వారి గోత్రనామాలతో మంత్రఅర్చనలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నవరాత్రుల సందర్భంగా 65 మంది కనకదుర్గ అమ్మవారి మాలలు దరించడం జరిగిందని తెలిపారు.



# బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత హ్యాట్రిక్ విజయం

**ఆలేరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

ఆలేరు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధిస్తారని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్ అన్నారు. ఆదివారం రోజున స్థానిక బస్టాండ్ ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు బాన సంచాలు పేల్చి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుస్తారని, సంక్షేమ పథకాలే అభ్యర్థిని గెలిపిస్తాయని, గొంగిడి సునీత 50000 ఓట్ల మెజారిటితో గెలుస్తారని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్‌లు పత్తి వెంకటేష్, కుండే సంపత్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, మాజీ



సర్పంచ్ దాసి సంతోష్, జింకల రామకృష్ణ, రాయపురం నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థిగా బీసీని ప్రకటించడం పట్ల హర్షం

**రాజాపేట ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు 2023కు సంబంధించి షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఆదివారం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 55 మంది అభ్యర్థులతో విడుదల చేసిన జాబితాలో ఆలేరు అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన బీర్ల ఐలయ్యకు చోటు లభించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం రాజాపేట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గం ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు బీసీలకు సమస్త రంగాల్లో తీవ్రమైన అన్యాం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ గుర్తించి బీసీ అభ్యర్ధిని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఉదయపూర్ డిక్లేరేషన్‌కు కట్టుబడి ప్రతి పార్లమెంటు పరిధిలో రెండు అసెంబ్లీ సెగ్మెంట్లకు బీసీ అభ్యర్థులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆలేరులో బీసీ అభ్యర్థులను ప్రకటించిన పార్టీలకే మా మద్దతు ఉంటుందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కూడా బీసీల రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలని డిమాండ్ చేశారు. త్వరలో ఆలేరులో బీసీల ఆత్మగౌరవ సభను నిర్వహించి దానికి



నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకత్వాన్ని ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల ప్రతినిధులు రావుల ఉపేందర్, జూకంటి రాములు, సాంబేష్, ఉమేష్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

**అడ్డగూడూరు ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోను రూపొదించాలని మాజీ మార్కెట్ చైర్మన్ ప్పలపల్లి మహేంద్ర నాథ్ ఆదివారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశంలో మరెక్కడా లేవని, అంతేకాకుండా ఎన్నికల మేనిఫెస్టోలో నిరుపేదలకు ఉపయోగపడే విధంగా ఎన్నో పథకాలను చేర్చడం చాలా సం తోష ˇకరమన్నారు. బీ ఆర్ఎస్ మేనిఫెస్టోలో పొ ం దుపరిన కొత్త పథకాలతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు భయం పట్టుకున్నదని, మూడవసారి భరాసనే గద్ద నెక్కడం ఖాయమని పేర్కొన్నారు.



# సూర్యాపేట వార్త

## కనకదుర్గ దేవాలయానికి వెండి వస్తువులు బహూకరణ

**పెన్‌పహాడ్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని లింగాల గ్రామంలో శ్రీ కనకదుర్గ నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా కనకదుర్గ దేవాలయానికి ఆలయ కమిటీ చైర్మన్ దంపతులు కేసిరెడ్డి కోటిరెడ్డి శ్రీ వాసవి అమ్మవారికి రూ. 40 వేల విలువ చేసే వెండి చీరను, హస్తాలను, గదను ఆలయ పురోహితులు ఇరువంటి సత్యనారాయణ శర్మకి బహుకరణగా అందించారు. ఈ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్దలతో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేసరి శోభ రంగారెడ్డి, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ అధ్యక్షుడిగా వెంకటప్పయ్య ప్రమాణ స్వీకారం

**మునగాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**



మునగాల మండల కేంద్రంలోని గాయత్రీయ విద్యాలయం స్కూల్ ఆవరణంలో ఆదివారం జరిగిన తెలంగాణ ఆర్ఎంపీపీఎంపీ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో మునగాల మండల కమిటీ ప్రమాణ స్వీకారం జరిగిందని మునగాల మండల అద్యక్షులు వెలిదా వెంకటప్ప చారి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శిగా దాచేపల్లి మురళీకృష్ణ కోశాదికారిగా బిక్షం ప్రమాణ స్వీకారం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఇండస్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, ఖమ్మం వారికి ధన్యవాదాలు తెలిపి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పుష్పుల లక్ష్మీనర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి రాజేందర్, జిల్లా సహాయ అధ్యక్షులు షేక్ రహమతుల్లా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ బాంగే రాష్ట్ర నాయకులు అనంతవరపు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**మోతె, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని, కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా అదికారంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. ఆదివారం మండలం లోని రాఘవపురం, నా మా వరం, బిక్యా తండా, సిరికొండ, లాల్‌తండా గ్రామాల్లో కాంగ్రెస్



పార్టీ గెలుపే లక్ష్యంగా గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో బాగంగా 6 గ్యారంటీ పథకాలు ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే

<u>యాదగిరిగుట్ట ప్రభాతవార్త:</u>

తెలంగాణ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని, కాంగ్రెస్, బీజేపీలు అబద్ధపు ప్రచారాలు చేసేందుకు పల్లెలు, పట్టణాలకు వస్తున్నాయని బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టోను ఆదివారం ప్రకటించిన సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో బాణాసంచాలు కాల్చుతూ సంబురాలు చేసుకున్నారు. రాష్ట్రంలో ప్రజలంతా సంతోషపడే విధంగా సీఎం కేసీఆర్ మేనిఫేస్టోను విడుదల చేశారన్నారు. ఆసరా ఫించన్ల పెంపు, సబ్సీడీపై గ్యాస్ సిలిండర్, విద్యార్థినిలకు ఉచిత బస్సు సౌకర్యం, జర్నలిస్టులకు రూ.400లకే సిలిండర్, రేషన్ కార్డులు ఉన్నవారికి సన్న బియ్యం, సౌభాగ్య లక్ష్మీ వంటి పథకాలను ప్రకటించడంతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మీ రూ.2లక్షలు ఇస్తానని చెపిప మరోసారి యువతుల వివాహాలకు పెద్ద మామగా సీఎం కేసీఆర్ నిలిచారని తెలిపారు. రాబోయేది బీఆర్ఎస్



ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, నాయకులు ఎరుకల హేమేందర్, సయ్యద్ బాబా, గడ్డం చంద్రం, లకాన్, చిత్తర్ల బాలయ్య, కొన్యాల నర్సింహారెడ్డి, దావూద్, ఇస్మాయిల్, గోపగాని బాలకృష్ణ, బండ రామస్వామి, జంపాల రాజు, కాంటేకార్ పవన్‌కుమార్, నరహరి చారి, గ్యాదపాక క్రాంతి, బండి వాసు, ఎస్‌కే.జమాల్, టి.బాలరాజు, మనోజ్, బిచ్చాల ఎల్లస్వా పాల్గొన్నారు.

## ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్న కుంభం అనిల్

<u>భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:</u>

పోచంపల్లి మండలంలోని పెద్ద రావులపల్లి గ్రామంలో జరిగిన ఇంటిఇంటికి కాంగ్రెస్ కార్యక్రమంలో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. మొదటగా గ్రామంలోని పోచమ్మ దేవాలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటికి వెళ్ళి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను జనాలకి వివరిస్తూ ముందుకు కదులుతూ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన సుమారు 60 మంది కార్యకర్తలకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా జగత్‌పల్లి గ్రామంలో నూతన గ్రామశాఖను ఎన్నుకున్నారు. వివిధ పార్టీల నుండి 30 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు చేయకుండా నిరుద్యోగ జీవితాలతో చెలగాటం ఆడుతుందని, యువత తీవ్ర నిరాశలో ఉన్నారని, పోరాడి తెచ్చుకున్న రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం వల్ల అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ తొమ్మిదినరేళ్ల నుండి కాలం గడిపారని అన్నారు. సెటిల్మెంట్లు, అక్రమలు చేయడం తప్ప ఏ ఒక్క రోజు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని అన్నారు. రాబోయే రోజుల్లో 60 నుండి



70 సీట్లతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమాలు మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్‌రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నరసింహారెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు అన్‌రెడ్డి జగన్‌రెడ్డి, కాసుల అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద గూడెం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుమలేష్ ముదిరాజ్ ఆధ్వ్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా వివిధ పార్టీల నుండి 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## లక్ష రుణమాఫీ వెంటనే మాఫీ చేయాలి

<u>భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :</u>

ప్రభుత్వం ప్రకటించిన రూ.1లక్ష రుణమాఫీ ప్రక్రయను పూర్తిచేసి రైతుల ఖాతాలో డబ్బులు వేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేశామని గొప్పగా చెప్పుకుంటున్న లక్ష రుణమాఫీ అమలు ఎక్కడ జరగలేదన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నెలల కొద్దిగా రైతులు ఎదురు చూస్తూ నిరాశకు గురవుతున్నారని, బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణాలు తిరుగుతున్న బ్యాంకు వారు లోను ఖాతా నెంబర్లు మారాయి పాత ఖాతాలో వేసినట్టు మెసేజ్‌లు వచ్చిన ఖాతా నెంబర్ మారిన కారణంగా డబ్బులు వాపస్ వెళ్లినవని, అని బ్యాంకు అధికారులు చెబుతున్నారని, ప్రభుత్వం రైతుల రుణమాఫి చేశామని గొప్పలు చెప్పుకుంటూ ఏ ఒక్క రైతుకు రుణమాఫీ జరగలేదని, ప్రభుత్వం ఎన్నికల ముందు లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికీ లక్ష రుణాలు మాఫీ కాలేదని మండిపడ్డారు. రైతులు వడ్డీల మీద వడ్డీలు బ్యాంకు వారికి చెల్లిస్తూ ఎంతో



ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొందని, బ్యాంకు వారు రైతులు వచ్చి చేయడం వల్ల రైతుల ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి ఏర్పడిందని, ఎన్నికల ముందు ఓట్ల కోసం ప్రజల మభ్యపెట్టడం కోసం అమలు చేయలేని హామీలు ఇచ్చి ఇట్లు దండుకోవడం కోసమే ఇలాంటి హామీలు, రుణమాఫీ డబ్బులు కొత్త ఖాతాలో వేసి రుణమాఫీ ప్రక్రియను పూర్తిచేయాలని కోరారు.

## ఆలేరు అభ్యర్థిగా బీర్ల ఐలయ్యను ప్రకటించడం పట్ల నాయకులు హర్షం

<u>మోటకొండూర్ ప్రభాతవార్త:</u>

ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బీర్ల ఐలయ్యను ప్రకటించడం పట్ల మోటకొండూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అనంతుల నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. బీర్ల ఐలయ్య గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా కృషిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ ఆలేరు టికెట్ బీర్ల ఐలయ్యకు కేటాయించిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఖర్గే, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశాఉరు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరబోయిన మల్లేష్ యాదవ్, మాజీ పట్టణ



అధ్యక్షులు రేగు చంద్రశేఖర్, తాళ్లపల్లి వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతికంఠం గౌతమ్‌రాజు, జంపాల నాగచందర్, భూమండ్ల బంగారి, వట్టిపల్లి మధు, భూమండ్ల మల్లేష్, మోటే సిద్ధులు, మర్రికుక్కల గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ రావడంతో నాయకుల సంబురాలు

<u>తుర్కపల్లి ప్రభాతవార్త:</u>

మండల కేంద్రంలోని మండల చివరస్తా వద్ద మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీర్ల ఐలయ్యనీ ప్రకటించిన శుభ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలో బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచి హర్షం వ్యక్తం చేసినా తుర్కపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఈవో గీతారెడ్డి

<u>యాదగిరిగుట్ట ప్రభాతవార్త:</u>



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి 2024 నూతన క్యాలెండర్‌ని ఆవిష్కరించిన యాదాద్రి ఆలయ ఈవో గీతారెడ్డి క్యాలెండర్లు కొండపైన దేవస్థానం వివిధ కౌంటర్ల ద్వారా విక్రయించబడుచున్నవి అని తెలిపారు. క్యాలెండర్ ధర రూ.25 అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## అమ్మవారికి నూతన వ్త్రసాలు బహూకరణ

<u>యాదగిరిగుట్ట ప్రభాతవార్త:</u>



యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామివారి కొండపైన గల శివాలయంలో జరుగుచున్న దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు అమ్మవారికి నూతన వస్త్రాల అలంకరణకు గాను 11 పట్టు చీరలు, ఒక దోతి స్వామివారికి శ్రీ సాదా వసంతరెడ్డి, సుజాత దంపతులు బహుకరణ చేశారు.

## శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామివారి శివాలయంలో ప్రత్యేక పూజలు

<u>యాదగిరిగుట్ట ప్రభాతవార్త:</u>

యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయానికి అనుబంధ ఆలయమైన శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామివారి శివాలయం నందు శ్రీదేవి శం^న్న వరాత్రోత్సవములలో భాగంగా ఆదివారం ఉదయం 11:45 నిమిషాల నుండి విగ్నేశ్వర పూజ, స్వసనఇతవాచనము, బుత్విగ్వరణము, అఖండ దీపారాధన, అంకురారోపణము, మండపారాధన, కలశ స్థాపన, శ్రీదేవిపూజ, మూల మంత్ర జప, సప్తశతీ, లలితా పారాయణములు తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి, అనువంశిక ధర్మకర్త, ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీజేపీ మోత్కూరు అధ్యక్షుల నియామకం

<u>మోత్కూరు, ప్రభాతవార్త :</u>

భారతీయ జనతా పార్టీ యా దాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పీ.వీ శ్యా ంసు ందర్‌రావు ఆదివారం జిల్లా లోని 2 మండల పార్టీ అ ధ్యక్షులను ని య మిం చారు. మో త్కూరు ము న్సిపాలిటీ, మో త్కూరు రూరల్ అధ్యక్షులను జిల్లా అ ధికార ప్రతినిధిగా గౌరు శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షుడిగా పోచం సోమయ్య, మోత్కూరు రూరల్ అధ్యక్షుడిగా దీటి సందీప్‌లను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు జారీ చేసిన నియామక పత్రాలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య సమక్షంలో వారికి అందజేశారు.



# భక్తి శ్రద్ధలతో సాయిబాబా విగ్రహ ప్రతిష్ట

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 15 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలోని సాయిబాబా మందిరంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో సాంప్రదాయసిద్ధంగా సాయిబాబా పాలరాతి విగ్రహ ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక హోమాలు, సామూహిక సాయి సత్యవ్రతాలు, విరాట్‌సాయి స్తోత్రము, నిత్య ప్రార్ధన పఠనములతోపాటు సాయి రిత్విక్ వి.రాజేశ్వర్ సత్సంగ ప్రసంగం చేశారు. విగ్రహ ప్రతిష్టలో భాగంగా ఈనెల 16న భక్తులచే హోమ పూజలు, సాయి గురు సిహెచ్.జగదీశ్వర్‌రావుచే విగ్రహ ప్రాణప్రతిష్ట పూజలు, మధ్యాహ్న హారతితోపాటు అన్నదాన కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి తెలిపారు. ఈ కార్య క్రమంలో నిర్వాహకులు జూలూరు అశోక్, టి.శ్రీనివాస్,



జి.లక్ష్మి నర్సింహారావు, డి.నాగేశ్వరరావు, గెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.




# నేరేడుచర్లలో హ్యాండ్‌వాష్ డే

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 15 ప్రభాతవార్త*



గ్లోబల్ హ్యాండ్ వాష్‌డే కార్య క్రమంలో భాగంగా ఆదివారం నేరేడుచర్ల పురపాలక సంఘ కారా ్యలయంలో హ్యాండ్ వాష్‌డేను నిర్వహించారు. మున్సిపల్‌కమీషర్ నీలిగొండ వెంకటేశ్వర్లు చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. నీరు పోసి మొక్కను బతికించండి - ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి నినాదంతో ర్యాలీ నిర్వహించి మొక్కలకు నీరు పోశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# మేనిఫెస్టో విడుదలపై బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 15 ప్రభాతవార్త*

తెలంగాణ సిఎం కెసిఆర్ రాబోయే ఎన్నికల్లో ప్రజలకు మరింత సంక్షేమ అభివృద్ధి పథకాలు అందించే విధంగా ఆదివారం విడుదల చేసిన మేనిఫెస్టో ఉందని హుజూర్‌నగర్ బిఆర్ఎస్ శ్రేణులు నియోజకవర్గ కేంద్రంలో ఇందిరాసెంటర్‌లో జాతీయ జెండాలతో మేనిఫెస్టో కాపీలతో హర్షాతిరేకం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న తెలంగాణప్రభుత్వం మరోసారి పేదలకు అభివృద్ధికి పెద్దపీట వేస్తూ విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజల అభిమానాన్ని చూరగొందని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్ని కల్లో మేనిఫెస్టోతోపాటు ఇతర ప్రభుత్వ పథకాలు మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకు వచ్చి సిఎంగా కెసిఆర్ ఎన్నిక కావడం ఖాయ మన్నారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిటా ్యల అమర్‌నాథ్‌రెడ్డి, కార్యదర్శి బెల్లంకొండ



అమర్‌గౌడ్, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, జక్కుల శంభయ్య, ఒరుగంటి నాగేశ్వరరావు, దొంగరి మంగమ్మ, కుంట ఉపేంద్ర, నాయకులు సోమగాని ప్రదీప్, ఒర్సు వెంకన్న, శీలం వీరయ్య, షేక్ రహీమా, చెవుల కవిత, రాగి రాజశేఖర్, పెద్ది పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం పట్టివేత

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*

అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కోటికల్ గ్రామంలోని బెల్ట్‌సాపులపై ఆదివారం దాడిచేయగా దంతూ మల్లేష్ ఇంట్లో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం అమ్ముతుండగా రూ.18,286 విలువ గల 28 లీటర్ల మద్యం పట్టుబడి, దానిని స్వాధీనం చేసుకొని, దంతూరు మల్లేష్‌పై కేసు నమోదు చెయడం జరిగిందని ఆత్మకూరు(ఎం) ఎస్ఐ తెలిపారు.

# ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థిగా బీర్ల ఐలయ్య

*గుండాల ప్రభాతవార్త:*

గత కొంతకాలంగా ఎంత ఉత్కంఠ భరితంగా సాగిన ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రకటనలో ఎట్టకేలకు అధిష్టానం తెరదించింది. ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుత పిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్యను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటన వెలువరించింది. దీంతో కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున బీర్ల ఐలయ్య నివాసానికి తరలివెళ్లి సంబరాలు జరుపుకున్నారు. ఇదిలా ఉంటే టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు తమ భవిష్యత్తు ప్రయాణం ఏమిటనే మీ మాంసంలో పడ్డట్లు తెలుస్తుంది. కురుమ సామాజిక వర్గానికి చెందిన బీర్ల ఐలయ్యను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పార్టీ అధిష్టానం సిగ్నల్ ఇవ్వడంతో గత కొంతకాలంగా నెలకొన్న ఉత్కంఠతకు తెరదించినట్లుయింది. ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా 17 మంది పోటీ చేయడానికి దరఖాస్తులు చేసుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆరు స్థానాలను అధిష్టాన ప్ర కట ించడంతో అం దులో ఆలేరు నియోజకవర్గం ఉండడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నయా జోష్ నింపినట్లుయింది. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ టికెట్ తమకే లభిస్తుందని ఆశపడ్డ నేతలు ఐలయ్య గెలుపుకోసం ప్రయాణం చేస్తారా, ఇష్టం లేక ఇతర



పార్టీలవైపు మొగ్గు చూపుతారో మరికొద్ది రోజుల్లో తేలిపోనుంది. తాము ఆశించిన నేతకే కాంగ్రెస్ పార్టీ టికెట్ లభించడంతో ఆ పార్టీ కార్యకర్తల్లో నయా జోష్ నింపినట్లుయింది.

# బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:*



బీచేసర్ఎస్ పార్టీ అధినేత,సీఎం కేసీఆర్ మేనిఫెస్టో ప్రకటించిన సందర్బంగా మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం మండలశాఖ ఆద్వర్యంలో రాజీవ్‌రహదారిపై టపకాయలు కాల్చి,స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జురుపుకున్నారు.అన్ని వర్గాల సంక్షేమానికి మేనిఫెస్టో తయారు చేయడం హర్షనీయమనీ పార్టీ మండల అద్యక్షులు రావుల రమేష్ అన్నారు.కాంగ్రెస్ హయంలో రెండు వందలు ఉన్న పెన్షన్ నేడు రూ.5-6వేలు కానున్నదని...వృద్దులకు ఎంతో భరోసా కలగనున్నదన్నారు.రేషన్ కార్డు కలిగిన పేదలకు కేసీఆర్ భీమా,రైతు బంధు రూ.16వేలు పెంచడం,అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రూ.400 కే గ్యాస్ సిలిండర్,కల్యాణ లక్ష్మీ మహిళా సంక్షేమానికి అద్బుతమైన మేనిఫెస్టోతో..ఇప్పటికి ప్రగతిలో ఉన్న తెలంగాణ రాష్ట్రం మరోసారి సీఎం కేసీఆర్ సారద్యంలో మరింత అభివృద్ది జరుగనుండడం తద్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి,ఎంపీటీసీ కవ్వంపల్లి పద్మ,నాయకులు దుండ్ర రాజయ్య,పాశం అశోక్ రెడ్డి,పొన్నం అనిల్ గౌడ్,మాతంగి లక్ష్మన్,బేతిశ్రీనివాస్‌రెడ్డి,వేల్పుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు

## -బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ తుంగ బాలు

*రాజాపేట ప్రభాతవార్త:*

కేసీఆర్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలు ప్రజల్లోకి వెళ్లలంటే భయపడుతున్నారని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు అన్నారు. ఆదివారం ఆయన రాజాపేట విలేకరులతో మాట్లాడుతూ.. కేసీఆర్ మేనిఫెస్టోతో ఢిల్లీ పెద్దలకు భూకంపం వచ్చిందని అన్నారు. రైతు బంధు 16 వేల ప్రకటనతో రైతుల ఆనందంకు అవధులు లేవని, సౌభాగ్య గృహలక్ష్మీ పేరుతో ప్రతి మహిళకు నెలకు రూ.3వేలతో ప్రతి ఇల్లు మహిళ సంతోష లక్ష్మీగా మారనుందని, ప్రజల ఆరోగ్యం కోసం 15లక్షలతో ఆరోగ్య తెలంగాణకు నాంది పలికారన్నారు. రూ.400లకే సిలిండర్ ప్రకటనతో ప్రతి కుటుంబం డిసెంబర్ కేసీఆర్‌దే అని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆసరా పెన్షన్ల పెంపుతో బలహీన వర్గాలు మరింత ధైర్యంగా బ్రతకనున్నారన్నారు. ప్రతి రేషన్ ఇక సన్న బియ్యంతో ప్రతి ఒక్కరులబ్ధి పొందనున్నారని, ప్రతి తెల్ల రేషన్ కార్డు వారికి 5లక్షల భీమతో కేసీఆర్ పై ప్రజలకున్న ధీమా, కేసీఆర్‌కు ప్రజలపై ఉన్న ప్రేమ తెలుస్తున్నదని చెప్పారు. అనాధల పిల్లల కోసం ప్రత్యేక పాలసి, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, ఉద్యోగుల సీపీఎస్‌కు అధ్యయన కమిటీతో సబ్బండ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు ట్రిక్కులు ఎన్ని చేసిన హ్యాట్రిక్ బీఆర్ఎస్‌దే అని, ఈ రాజకీయ క్రికెట్లఓ మరొక్కసారి



కాంగ్రెస్ రనౌట్ కాక తప్పదని ప్రతిపక్షాలకు తుంగబాలు చురకలు అంటించారు. మరొక్క మారు కేసీఆర్ అని ప్రజలందరూ విజయ గానం చేస్తున్నారని, ఇలా కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ కారు గుర్తుతో విజయ ఢంకా మోగించనుందని బీఆర్ఎస్వీ రాష్ట్రుపాధ్యక్షులు డాక్టర్ తుంగ బాలు తెలిపారు.

# నమిల గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ సాయం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం నమిల గ్రామంలో ఇటీవల మరణించిన ఇప్పల నర్సయ్య కుటుంబానికి ఆదివారం ఫ్రెండ్స్ యూత్ ఫౌండేషన్ తరుపున రూ.3వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మోత్కుపల్లి కిషన్, పోచంగల్ల జహంగీర్, పోచంగల్ల బాబు, పోచంగల్ల భాస్కర్, ఇంజ శ్రీకాంత్, మోర్రి బాలకృష్ణ, భోనగిరి మల్లేష్, జంగ కర్ణకర్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో విడుదల పట్ల హర్షం



**మోటకొండూర్ ప్రభాతవార్త:**
బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసినందుకు మోటకొండూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బాణాసంచాకాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బోట్ల యాదయ్య మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను ప్రపతి ఇంటికి చేరవేయాలని అన్నారు. త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి అత్యధిక మెజారిటీ మోటకొండూర్ మండలం నుండి ఇవ్వాలని, ముచ్చటగా మూడోసారి సునీత మహేందర్‌రెడ్డి గెలుపుకోసం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎగ్గిడి బాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, నియోజకవర్గ బిఆర్ఎస్ వై ఉపాధ్యక్షులు బొట్ల శ్రీను, బీఆర్ఎస్ వై ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి వెంకటేష్, బీఆర్ఎస్ వై కోశాధికారి కాదూరి ఎలేందర్, ఎంపిటిసి పన్నాల అంజిరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్, శ్రీనివాసపురం గ్రామంలో నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల నియామకం



**తుర్క పల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షునిగా ఓర్సు బిక్షపతి, శ్రీనివాస్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొండ హరినాథ్ నుంచి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బొరెడ్డి జ్యోతి, అయోధ్యరెడ్డి ఆదేశానుసారం తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాణోతు బిచ్చు నాయక్, నాయకుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కొండాపురం గ్రామ శాఖ అధ్యక్షునిగా నియమించారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి ఎంపిటీసీ ప్రతిభ రాజేష్ నాయక్, బిలియా నాయక్, తండ గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్ నాయక్, తుర్కపల్లి మండల అధికార ప్రతినిధి కోట సురేష్, సోషల్ మీడియా కన్వీనర్ బండారి శీను, కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగం ప్రభాకర్, దుబ్బాక రాములు, వల్లపు అంజయ్య, లింగాల బాలయ్య, వల్లెపు కుమార్ డొంకెన ప్రభాకర్, శివరాత్రి అంజయ్య, ఓర్సు నరసింహులు, పల్లపు మల్లయ్య, శ్రీనివాస్‌పూర్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజాపేటలో అఖిలభారత యాదవ సభ సమావేశం



**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట మండల కేంద్రంలో ఆదివారం అఖిలభారత యాదవ సభ సమావేశం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిధులుగా అఖిలభారత యాదవ సంఘం జిల్లాల అధ్యక్షులు సుక్కల సత్యం యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, అదేవిదంగా జిల్లా అఖిలభారత యాదవ సభ యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కెర సతీష్ యాదవ్, యాదగిరిగుట్ట అఖిలభారత యాదవ సభ మండల అధ్యక్షులు పసుల బాలయ్య యాదవ్ హాజరైయ్యారు. ఈ యొక్క సమావేశానికి సభ అధ్యక్షులు పేరుబోయని సోమేశ్ యాదవ్ ముఖ్యఅతిధులుగా గుర్రాల తిరుమలేష్ యాదవ్ హాజరై యొక్క సమావేశం నిర్వహించడం, అదేవిధంగా అధ్యక్షులు చుక్కల సత్యం, వర్క్ పెసిడెంట్ అయోధ్య యాదవ్ చేతుల మీదుగా జిల్లా కోశాధికారిగా గుర్రాల తిరుమలేష్ యాదవ్‌కి, ఆలేరు నియోజకవర్గ అఖిలభారత యాదవ సభ ఉపాధ్యక్షులుగా పేరబోయిన సోమేశ్‌యాదవ్‌కి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండలం అన్ని గ్రామాల కుల పెద్దలు హాజరయ్యారు. చిగుర్ల లింగం యాదవ్, ఆకుల శ్రీశైలం యాదవ్, ఆకుల నరసింహ యాదవ్, గుర్రాల రాములు యాదవ్, మేడబోయిన శంకర్ యాదవ్, గుంటి నరేష్ యాదవ్, ఇసాబోయిన ఐలయ్య యాదవ్, గుంటి కృష్ణ యాదవ్, గుంటి శ్రీరాములు యాదవ్, తుమ్మేటి ఉపేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు ఉత్సాహంగా కొనసాగిన బతుకమ్మ పండుగ

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలో రెండో రోజు ఆదివారం బతుకమ్మ సంబరాలు భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయంగా, ఘనంగా జరుపుకున్నారు. రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద ఆర్యవైశ్య మహిళలు ఇతరులు బతుకమ్మలను ఆలయం ముందు ఒకచోట ఏర్పాటు చేసి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆనందంగా జుపుకున్నారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న నీటి కొలనులో నిమజ్జనం చేశారు. ఒకరికొకరు ప్రసాదాలు పంచుకొని పండుగ కొనసాగించారు.

## రాజాపేటలో కొలువుదీరిన దుర్గామాత అమ్మవారు

**రాజాపేట ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో రాజాపేట ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం దుర్గామాత అమ్మవారు కొలువుదీరారు. విగ్రహ దాత దాచేపల్లి శ్రీనివాసులు దంపతులు పూజల్లో పాల్గొనగా ఎంపీటీసీ దాచేపల్లి రాజు రాజాపేట ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్ర త్యేకంగా ఏర్పాటు చేసిన మ ంటపంలో అమ్మవారు కొలువ దీరగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. పూజారి మేదరి మఠం ప్రవీణ్ పంతులు పూజలు నిర్వహించారు. నిత్యం అమ్మవారు విశేషాలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రత్యేక నైవేద్యాలతో అమ్మవాఆరిని భక్తులు కొలువనున్నట్లు తెలిపారు. కంకణా ధారణ తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు.




## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం


**మోటకొండూర్ అక్టోబర్ 15 ప్రభాతవార్త:**



మోటకొండూర్ మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామానికి చెందిన దడి కొమరయ్య ఇటీవల మరణించగా ఆదివారం సర్పంచ్ చామకూర అమరేందర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట ్లాడు తూ..బాధిత కుటు ంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎస్ మొగలయ్య రైతుబంధు అధ్యక్షుడు సిహెచ్. మల్లేష్, సిసి బ్యాంక్ డైరెక్టర్ దడి అంజయ్య, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు బి. మహేష్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఓ కుమార్, డి వెంటేష్, చామకూర వెంకట్‌రెడ్డి, ఆర్ బిక్షపతి కే. సిద్దులు, కే. బిక్షపతి, జి. రవి, ఓ. పాండు, బి. రాజు, కే. రామచంద్రన్, డి. సోములు, బుగ్గ యాదగిరి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఆదినారాయణ

**భువనగిరి ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా చందుపట్ల గ్రామ మాజీ సర్పంచ్ వల్లందాస్ ఆదినారాయణను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవవరెడ్డి ఉత్తర్వుల కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకంతో పదవి ఇచ్చిన డిసిసి అధ్యక్షులు అందుకు సహకరించిన ఎంపీపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కుంభ అనిల్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పక్షిమట్ల శివరాజ్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకోవడానికి రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడానికి శక్తివంచన లేకుండా కార్యకర్తగా పనిచేసి పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు ఒరుగంటి ఆంజనేయులు గౌడ్, మండల సంయుక్త కార్యదర్శి గంగాదేవి రవి, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల వెంకటేష్, నాయకులు పుల్లి రాజు, అనుకుంట కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రవేశపెట్టిన సందర్భంగా నాయకుల సంబరాలు

**తుర్క పల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బాణా సంచారం కాల్చి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుక్ క్యాష్ సుశీల, రవీందర్ నాయక్, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమావాస్య జాతర

## తండోపతండాలుగా వచ్చిన జనంతో కిక్కిరిసిన చెర్వుగట్టు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త

మామూలుగానే అమావాస్య అంటేనే జనంతో కిక్కిరిసే చెర్వుగట్టు పుణ్యక్షేత్రం శనివారం మహలయ అమావాస్య కావడంతో ఇసుకవేస్తే రాల నంత జనంతో కిటకిటలాడింది. అమావాస్య సందర్భంగా అనేక ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చి చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యే అభిషే ములు పూజలు నిర్వహించి రాత్రికి అక్కడే నిద్రచేసి మొక్కులు చెల్లించుకోవడం ఇక్కడి సాంప్రదాయం.దసరా సెలవులు, శనివారం కలిసి రావడంతో చెర్వుగట్టుకు భక్తుఊ పోటెత్తారు.ఎంగిలిపువ్వు బతుకమ్మను కూడా గుట్టపై స్వామి వారి సన్నిధిలో జరుపుకున్నారు కొందరు.రాత్రి స్వామి వారి మహామండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు ఆలయ అర్చకులు



మరియు సిబ్బంది ఆధ్వర్యంలో లక్ష పుష్పార్చన కార్యక్రమంల ఓంతో వైభవంగా నిర్వహించారు.అనంతరం భక్త మండలి ఆధ్వర్యంలో భజన కార్య క్రమాలు, జాగరణ ఏర్పాటు చేశారు.కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ పర్యవేక్షణలో అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.కార్యక్రమాలలో ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు వార్త

# హనుమాన్ జాగరణ సమితి అధ్యక్షుడి ఎన్నిక

మర్రిగూడ,15అక్టోబర్,ప్రభాతవార్త:



మర్రిగూడ హనుమాన్ జాగరణ మండల సమితి అధ్యక్షుడిగా మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డి యాదయ్యగురుస్వామిని ఆదివారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా పల్లె సాయిలు గురుస్వామి, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్ గురుస్వామి,మండల అధ్యక్షులుగా జమ్ముల వెంకటేష్‌గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదేవిదంగా ఉపాధ్యక్షుడుగా రాజేందర్‌నాయక్, మెగావత్ గోపాల్, ప్రధాన కార్యదర్శిగా అంబాల రమేష్, కోశాధి కారిగా ఉప్పు శివశంకర్,సహాయ కార్యదర్శిగా దండేటికార్ శోభన్ బాబు, అజలాపురం శేఖర్, సభ్యులుగా మాదుగుల మహేందర్, చామకూర యాదగిరి, సురేందర్, కొంపల్లి మహేష్,రమావత్ మహేష్‌లను ఎన్ను కున్నారు. కార్యక్రమానికి మర్రిగూడ మండల బిజెపి అధ్యక్షులు రామదాస్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో మర్రిగూడ మండల, గ్రామాల ఆంజనేయస్వామి గురుస్వాములు, భక్తులు, పాల్గొన్నారు.

# క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి ఆర్థిక సహాయం

## మానవత్వం చాటుకున్న చిరుమర్తి మనోజ్

నార్కట్‌పల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



కారుఢీకొట్టిన సంఘటనలో గాయపడి రోడ్డుపై పడిన వారి చూసి చలించిపోయిన చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ వెంటనే క్షతగాత్రులను వైద్యం కోసం ఆస్పత్రికి తరలించడంతో పాటు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ మండలం శషమ్మగూడెం గ్రామానికి చెందిన ఒక కుటుంబం నల్లగొండ నుండి నార్కట్‌పల్లికి వచ్చే రహదారిలో నార్కట్‌పల్లి ఫ్లైఓవర్ వద్ద వారి బైక్‌ను కారుఢీకొట్టడంతో వారంతో గాయాలపాలై రోడ్డుపై పడిపోగా ఆవైపుగా వస్తున్న మనోజ్ వారిని చూసి హుటాహుటిన ఆ నలుగురు కటుంబ సభ్యులను వెంటనే ఆస్పత్రికి తరలించి వారికి మెరుగైన వైద్యం కొరకు రూ.25,000/- ఆర్థిక సహాయాన్ని అందజేసి మురుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.ఫౌండేషన్ వారికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# బిఎస్పీ మండల కమిటి ప్రధాన కార్యదర్శిగా చిలకరాజు శివజేమ్స్ నియామకం

చండూరు రూరల్,15అక్టోబర్,ప్రభాతవార్త:



చండూరు మండల బహుజన సమాజ్ పార్టీ మండల కమిటి ప్రధాన కార్యదర్శిగా దోనిపాముల గ్రామానికి చెందిన చిలకరాజు శివజేమ్స్‌ను నియ మించారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆందోజు శంకరాచారి ఆదివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన బాధ్యతను సక్రమంగా నిర్వహించి బిఎస్పీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ అధ్యక్షుడు గండు నాగేందర్‌బాబు, చండూరు మండలం అధ్యక్షులు నేరెళ్ల ప్రభుదాస్ , తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్

నార్కట్‌పల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో శ్రీ దుర్గాభవాని ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొలిరోజు పూజలలో భాగంగా ఆదివారం గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్ భవాని మాలాధరులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చండూరు,15అక్టోబర్,ప్రభాతవార్త:



స్థానిక డాన్‌బోస్కో కళాశాలలో 1993-95 ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది.అప్పటి జ్ఞాపకాలను ఒకరికొకరు స్మరించుకున్నారు. అనంతరం జూనియర్ కాలేజి మాజి ప్రిన్సిపాల్ జోసెఫ్, అధ్యాపకులు కస్వరాజ్ ,రవికుమార్,ఏష్టిబా,ప్రస్తుత ప్రిన్సిపాల్ బాలశౌరిరెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమ తోటిమిత్రులు,అధ్యాపకులను కలిసిన సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు.

# బూత్ కమిటీ సభ్యులతో నాయకులు

## బూత్ కమిటీల ఎన్నిక

చిట్యాల రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని వనిపాకల , ఏపూరు గ్రామలలో బిఆర్ఎస్ పార్టీ పోలింగ్ బూత్ కమిటీలను జిల్లా ఆపార్టీ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, కొలను వెంకటేశం గౌడ్, సుంకరి యాదగిరి గౌడ్, ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు.వనిపాకల గ్రామ పోలింగ్ బూత్ ఇంచార్జ్ లుగా మేడి ఉపేందర్, గునగంటి మల్లేష్, ఏపూర్ గ్రా బూత్ ఇంచార్జ్‌లుగా బండ సురేష్ , పాలెం మహేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రుద్రారపు భిక్షం, మదర్ డైరీ డైరెక్టర్ కర్నాటి జయశ్రీ, ఉప్పల్ రెడ్డి,సర్పంచులు మేడి లింగమ్మ నర్సింహ్మ, పాలెం మాధవి, మల్లేష్ గౌడ్, ఎంపిటిసి ఏళ్ల ప్రభావతి సత్యనారాయణ రెడ్డి, కార్మిక విభాగం మండల అధ్యక్షులు కొలను సతీష్, మండల యువజన విభాగం అధ్యక్షులు తుమ్మల నాగరాజు రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నర్సింహ్మ, ఉప్పల సైదులుతదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం

నార్కట్‌పల్లి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



ప్రతి నెలా అమావాస్య సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో స్వామి వారి ప్రత్యేక పూజల అనంతరం మహా అన్నప్రసాదకార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ కార్య క్రమంలో భాగంగా శనివారం మహా లయ అమావాస్య సంద ర్భంగా శనివారం దేవాలయంలో ప్రత్యేక పూజార్చనల అనంతరం భక్తులకు దాత సహకారంతో మహాఅన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి పూజలను తిలకించారు.

# నగదు పట్టివేత

మర్రిగూడ,15అక్టోబర్,ప్రభాతవార్త:

ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వ హిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం మర్రిగూడ మండలంలోని సారంపేట చౌరస్తాలో ఓ వాహనంలో వెళుతున్న వ్యక్తి వద్ద నియమాలకు విరుద్దంగా లభించిన 6లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రంగారెడ్డి తెలిపారు.లభించిన నగదుకు ఎలాంటి పత్రాలు లేవని అన్నారు.



# దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**తెలంగాణలో అధికారానికై కార్యకర్తలు కృషి చేయాలి**

**ఐటి ఎలక్ట్రానిక్స్, స్కిల్ డెవలప్మెంట్ శాఖ కేంద్ర సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్**



**కోదాడ రూరల్ ప్రభాతవార్త :** కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు వారి కుటుంబం కోసమే పని చేస్తాయని బిజెపి ప్రభుత్వం దేశ అభివృద్ధి కోసం పనిచేస్తుందని ఐటి ఎలక్ట్రానిక్స్ మరియు స్కిల్ డెవెలప్మెంట్ శాఖ కేంద్ర సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పెరిక కళ్యాణ మండపంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసి రానున్న 45రోజులు పార్టీ కోసం కష్టపడితే తప్పక అధికారంలోకి వస్తామన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో నాడు పార్లమెంటులో బిజెపి క్రియాశీలక పాత్ర పోషించిందని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల్లో తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తొమ్మిది లక్షల కోట్లు ఇచ్చిందని రాష్ట్రంలో బిజెపి చేసిన అభివృద్ధి తప్ప బిఆర్ఎస్ పార్టీ చేసింది ఏమి లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొత్త పథకాల పేరుతో ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ పాలనలో విసిగిపోయిన ప్రజలు చూస్తున్నారన్నారు. కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్ర మధుకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వేంకటేశ్వరరావు, జిల్లా ఇన్చార్జి విద్యాసాగర్ రెడ్డి, అసెంబ్లీ ప్రభారి సతీష్ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, రాష్ట్ర ఓబిసి మోర్చా బొలిశెట్టి కృష్ణయ్య, రాష్ట్ర నాయకులు కనగాల వెంకటరామయ్య నూనె సులోచన, ఓవీ రాజు పట్టణ అధ్యక్షులు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం ప్రజావాణి రద్దు : కలెక్టర్

**సూర్యాపేట అక్టోబర్ 15 ప్రభాతవార్త :** జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణ లో భాగంగా జిల్లా అధికారులు వారికి కేటాయించిన విధులలో పూర్తిగా నిమగ్నమై ఉన్నందున 16వ తేదీ సోమవారం రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించగలరని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఐదుగురు దొంగల అరెస్ట్

**వివరాలు వెల్లడించిన డిఎస్పి వెంకటగిరి**



**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 15 ప్రభాతవార్త :** తాళం వేసి ఉన్న ఇంట్లో వస్తువులను దొంగిలించిన ఐదుగురు దొంగలు అదివారం మిర్యాలగూడ రూరల్ పోలీసులకు పట్టుబడ్డారు. మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్పి కె.వెంకటగిరి మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామానికి చెందిన అమర్ వెంకట్రావు కొద్ది రోజుల క్రితం అమెరికా వెళ్లాడు. అదే గ్రామానికి చెందిన రౌడీషీటర్ ఈర్ల మల్లేష్ రోజుల తరబడిగా ఇంటికి తాళం వేసి ఉన్నట్లు గమనించాడు. విషయాన్ని పాత నేరస్తులైన గంగాధర్,హేమంత్, బుచ్చిబాబు, ప్రశాత్‌లకు తెలిపాడు. ఇదే అదునుగా వీరంతా కలిసి జూలై 23న ఇంటి తాళం తెరిచి ఓ మినివ్యాన్‌లో ఇంట్లో ఉన్న టీవి,ఫ్రిజ్, కంప్యూటర్, షాషింగ్ మెషిన్ తదితర విలువైన వస్తు సామాగ్రిని ఎత్తు కెళ్లారు. దొంగతనం గుర్తించిన వెంకట్రావ్ బంధువులు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా అదివారం అలగడప టోల్‌గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ నర్సింహులుకు ఓ వ్యాన్‌లో ఇంటి సామాన్లను తరలిస్తున్న మినీ వ్యాన్ పట్టుబడింది. వ్యాన్‌లో ఉన్న వారిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం ఒప్పుకున్నారు. నిందితులు ఐదుగురిని మిర్యాలగూడ కోర్టులో రిమాండ్ చేశారు. దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ నర్సింహులు, కానిస్టేబుల్ శ్రీనివాస్‌లకు డిఎస్పి నగదు రివార్డు బహుకరించారు. ఈ సమావేశంలో రూరల్ సిఐ ముత్తినేని సత్యనారాయణ, ఎఎస్ఐ ఉమాపతి, హెడ్‌కానిస్టేబుల్ నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలకు పటిష్ట భద్రత





**-ఎన్నికల నిబంధనల మీద క్షేత్రస్థాయి సిబ్బందికి కూడా అవగాహన కల్పించేలా చర్యలు**

**-సీపీ డిఎస్ చౌహాన్ ఐపిఎస్**

**భువనగిరి/ ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :** త్వరలో తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని క్షేత్రస్థాయిలో భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించడానికి ఆదివారం రాచకొండ పోలీస్ కమీషనర్ డిఎస్ చౌహాన్ ఐపిఎస్ యాదాద్రి భువనగిరిలోని అరోరా ఇంజినీరింగ్ కాలేజ్‌లోని డిఆర్‌సి సెంటర్‌ను సందర్శించి అక్కడి స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను కూడా సందర్శించారు. భద్రాత ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మోత్కూర్, ఆత్మకూరు, పోలీస్ స్టేషన్‌లను సందర్శించి అక్కడి పని తీరును పరిశీలించి, వారికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి తమ వంతు కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు. ఎన్నికల విధులకు సంబంధించచిన నిర్ధిష్టమైన సూచనలను సిబ్బందికి అందించామని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే కింది స్థాయి సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద పరిజ్ఞానాన్ని, అవగాహనను కల్పించడానికి సిబ్బందితో సమావేశాలను కూడా నిర్వహిస్తున్నామని అన్నారు. రాచకొండ పరిధిలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలలో అసెంబ్లీ ఎన్నికలను ఎటువంటి అవకతవకలు జరగకుండా నిర్వహించడానికి అన్ని రకాల భద్రత ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా కమిషన్ పేర్కొన్నారు. పాత నేరస్థులను బండోవర్ చేస్తున్నామని, అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి అవసరమైన చోట్ల చెకన పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు.

# వాడపల్లిలో రూ.3.4కోట్లు, 18లక్షల కారు సీజ్

**శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి**

**-జిల్లా ఎస్పి అపూర్వరావు**



**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 15 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ గైడ్ ప్రకారం అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టలను ఏర్పాటు చేసి తనిఖీలు..క్షణక్షణం అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రభావితం చేసే నగదు,మద్యం, మాదకద్రవ్యాలు అక్రమ రవాణాను అరికట్టడానికి మూడు అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టలను ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పి కె.అపూర్వరావు తెలిపారు. మాడ్గులపల్లి టోల్‌గేట్ వద్ద ఎస్ఐ, సిబ్బంది వాహన తనిఖీలు చేస్తుండగా ఒక తెలుపు రంగు వాహనం అపకుండా వెళ్లగా ఇదే విషయాన్ని మాడ్గులపల్లి పోలీసులు రాత్రిపూట విధులు నిర్వహిస్తున్న మిర్యాలగూడ డిఎస్పిని అప్రమత్తం చేశారు. మిర్యాలగూడ డిఎస్పి టూటౌన్ సిఐ నర్సింహ్మారావును అప్రమత్తం చేయగా అయన ఈదులగూడె సిగ్నల్ వద్ద కారను అపడానికి ప్రయత్నించంగా సదరు వాహనం అపకుండా వెళ్లగా వాడపల్లిలోని అంతరాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టును మళ్లి అప్రమత్తం చేశారు. అక్కడ ఎస్ఐలు రవికుమార్, క్రాంతికుమార్ బృందాలు బారికేడ్‌లు వేసి వాహనాన్ని అపి తనిఖీ చేయగా అందులో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండగా వారిని విచారించి వాహనాన్ని తనిఖీ చేయగా వాహనంలోని సీట్ క్రింద భాగంలో రహస్య గదులు తయారు చేసుకొని అందులో మూడు కోట్ల నాలుగు లక్షల రూపాయలు అక్రమగా డబ్బు దాచినట్లు గుర్తించడం జరిగిందన్నారు. అనుమానితులు విపుల్‌కుమార్, అమర్‌సిన్హ్‌జాల ర్యాష్ డ్రైవింగ్ హైవేపై ప్రయాణికుడికి ప్రమాదం కలిగించడం, తనిఖీ చేసే పోలీస్ అధికారికి విధేయత చూపకపోవడం వాహన రూపం మార్చి ప్రత్యేకమైన చాంబర్ ఏర్పాటు చేసినందుకు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు ఎస్పి అపూర్వరావు తెలిపారు. డిఎస్పి వెంకటగిరి ఆధ్వర్యంలో సిఐలు నర్సింహ్మారావు, సత్యనారాయణ, ఎస్ఐలు రవికుమార్, క్రాంతికుమార్, సిబ్బందిని ఎస్పి అభినందించారు.

**శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి: జిల్లా ఎస్పి**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, దీనిలో భాగంగా ఇప్పటి వరకు 2800 మందిని బైండోవర్ చేయడం జరిగిందని జిల్లా ఎస్పి అపూర్వరావు తెలిపారు. ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లగించి శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే డయల్ 100గాని సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేయాలన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా పోలీస్ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు రూ.7.39 కోట్ల నగదు, 40లక్షల విలువ గల మద్యం, 1.71 కోట్ల విలువ గల గంజాయి, 80 లక్షల విలువ గల గోల్డ్ పట్టుకున్నట్లు తెలిపారు.

